# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
30-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:128

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## హస్తం పార్టీలో 'జెన్ జీ' నినాదం!

30 ఏళ్లలోపు ఉన్నవారికి పదవులు ఇవ్వాలని డిమాండ్

సోషల్ మీడియా వేదికగా మొదలైన ప్రచారం

హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అనుమానం

ఆందోళనలో సీనియర్లు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో జెన్ జీల జోష్ నెలకొంది. పార్టీలో యూత్ లీడర్లు వాయిస్ పెంచుతున్నారు. పదవులకు డిమాండ్ చేస్తున్నారు. తనను మంత్రిని చేయాలంటున్నారు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి. నేను జెన్ జీ బ్రో.. నాకు మంత్రి పదవి కావాలి పోస్టులతో సోషల్ మీడియాలో రోహిత్ టీం హోరెత్తిస్తోంది.

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణలో దంచి కొడుతున్న వర్షాలు!

రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వానలు

పది జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

అన్ని జిల్లాల యంత్రాంగాలకు అప్రమత్తం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ:** తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారింది. వర్షాలు దంచి కొడుతున్నాయి. హైదరాబాదులో అయితే ఏకధాటిగా వర్షం కురుస్తూనే ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వాతావరణ శాఖ ప్రత్యేక ప్రకటనలు జారీచేసింది. హైదరాబాద్ తో సహా రాష్ట్రంలోని 16 జిల్లాల్లో రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెబుతోంది. పది జిల్లాలకు ఏకంగా ఎల్లో అలర్ట్ జారీ చేయడం విశేషం.

- మిగతా 3వ పేజీలో

## ఉదయ్ కృష్ణారెడ్డి చుట్టూ ఉచ్చు! ఐపీఎస్ కావడం కష్టమే

రిమాండ్ రిపోర్టులో సంచలన అంశాలు

కేంద్ర ప్రభుత్వ అనుమతితో అనర్హత వేటు

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:**

తెలంగాణలో ఆసక్తికర పరిణామం జరిగింది. ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి అరెస్ట్ అయ్యారు. ఆయనపై ఓ మహిళ ట్రైనీ ఐపీఎస్ అధికారిణి లైంగిక ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. కేసులో తీవ్రమైన నేరారోపణలు ఉండడంతో పోలీసులు అరెస్టు చేశారు. అయితే రిమాండ్ రిపోర్టులో సంచలన అంశాలను వెల్లడించారు. ఆయన దారుణానికి పాల్పడ్డారని తేల్చారు.



2లో



## విజయవాడపై జనసేన గురి!

కార్పొరేషన్ కైవసం చేసుకునేందుకు పావులు

మెజారిటీ సీట్లపై కన్ను వరుసగా సమావేశాలు

పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

విజయవాడ మేయర్ పీఠంపై జనసేన గురి పెట్టిందా? పొత్తులో భాగంగా ఆ పదవిని కోరుకుంటుందా? ఈ మేరకు పావులు కదుపుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వరుసగా జరుగుతున్న పరిణామాలు అలానే ఉన్నాయి. నగరంలోని అన్ని డివిజన్లపై జనసేన ఫోకస్ పెట్టింది. వరుసగా సమావేశాలు

2లో



## ప్రభుత్వ వేధింపులతోనే పెద్ది సుదర్శన్ రెడ్డికి అనారోగ్యం!

బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ సంచలన ఆరోపణలు

రాజకీయ వ్యూహంలోనే భాగం అంటున్న విశ్లేషకులు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : తెలంగాణ రాజకీయాల్లో వింత పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా వ్యక్తిగత విమర్శలు పెరుగుతున్నాయి. నేతలు ఒకరిపై ఒకరు తిట్ల దండకం అందుకుంటున్నారు.

## బిజెపి వెన్నులో 'పీకే' వణుకు!



బీహార్ బైపోల్ లో ప్రశాంత్ కిషోర్

బంకిపూర్ లో పోటా పోటీ

అధికార పార్టీకి సవాల్ విసురుతున్న రాజకీయ వ్యూహకర్త

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** బీహార్ లో బిజెపి అధికారంలో ఉంది. మొన్ననే భారీ మెజారిటీతో ఎన్డీఏ విజయం సాధించింది. అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించింది. నితీష్ కుమార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కొద్ది రోజులకే రాజీనామా చేశారు. బిజెపి నేత ముఖ్యమంత్రి అయ్యారు. ఈ నేపథ్యంలో పాట్నా నడిబొడ్డున ఉన్న బంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బైపోల్ ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం దేశవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తోంది. దానికి కారణం ప్రశాంత్ కిషోర్. మొన్నటి ఎన్నికల్లో

- మిగతా 3వ పేజీలో



## తమిళనాడులో భయపడుతున్న విజయ్!

ఏడాది పాటు స్థానిక ఎన్నికలు వాయిదా

డీఎంకే హయాంలో ఎన్నికల అధికారి ఉండడమే కారణం

క్షేత్రస్థాయిలో బలపడని టీవీకే

**క్రైమ్ మిర్రర్,సెంట్రల్ డెస్క్ :** తమిళనాడులో విజయ్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతుంది. పూర్తిస్థాయిలో మెజారిటీ సాధించలేకపోయారు. కానీ సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో స్థానిక సంస్థల

- మిగతా 2వ పేజీలో

## రగిలిపోతున్న తమ్మినేని!

రేపు శ్రీకాకుళం నగరానికి జగన్మోహన్ రెడ్డి

మాజీమంత్రి అప్పలరాజు పరామర్శ

తనను ఫోన్లో కనీసం పరామర్శించని అధినేత



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీరుపై సీనియర్ నేత తమ్మినేని సీతారాం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల ఆయన ఓ ఆస్తి వివాదానికి సంబంధించి చట్టపరమైన కేసులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఓ భూమి రిజిస్ట్రేషన్ కు సంబంధించి

- మిగతా 2వ పేజీలో

## కుమారుడు ఎమ్మెల్యే.. కుమార్తె జెడ్పీ చైర్ పర్సన్!

పక్కా వ్యూహంతో బొత్స సత్యనారాయణ

రాజకీయ వారసత్వం కొనసాగింపునకు భారీ ప్రణాళిక



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ఉమ్మడి రాష్ట్రంలోనే సీనియర్ మోస్ట్ లీడర్ బొత్స సత్యనారాయణ. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. శాసనమండలిలో వైసిపి పక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో క్రియాశీలక రాజకీయాలనుంచి తప్పుకొని.. వారసులను రంగంలోకి దింపాలని చూస్తున్నారు.



- మిగతా 3వ పేజీలో

# మినీ ఇండియాగా పిలువబడే పటాన్‌చెరులో ఓటరు నమోదు పెరగాలి




**ఎస్ఐఆర్‌లో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఇతర రాష్ట్రాల ప్రజలకు ఎమ్మెల్యే ప్రత్యేక విజ్ఞప్తి**

**ఎస్ఐఆర్‌కు మరో ఐదు రోజులే గడువు**

**స్థానికంగా ఓటు నమోదు చేసుకోవాలని ఇతర రాష్ట్రాల ప్రజలకు విజ్ఞప్తి**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29: మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఇతర రాష్ట్రాల ప్రజలు స్థానికంగానే ఓటరు నమోదు చేసుకుని నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రాజస్థాన్, గుజరాత్, శ్రీకాకుళం, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రజలు, వివిధ రంగాల వ్యాపారవేత్తలతో ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం 25 సంవత్సరాల తర్వాత ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

పటాన్‌చెరులో స్థిర నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న ఇతర రాష్ట్రాల ప్రజలు తప్పనిసరిగా స్థానికంగానే తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన పటాన్‌చెరులో ప్రతి ఒక్కరినీ సొంత కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేందుకు మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను నమోదు చేసి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్, బాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, దామోదర్ రెడ్డి, తేజ, రాజు, రామ్మోహన్‌తో పాటు వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అర్హులైన ప్రతి ఓటరుతో సంప్రదించి వివరాలు నమోదు చేయించాలని బీఎల్ఏలకు సూచన**

**ఇంకా నమోదు కాని ఓటర్లను స్వయంగా కలవాలి**

**ఎస్ఐఆర్‌కు మరో ఐదు రోజులే గడువు**

**ప్రతి ఓటు నియోజకవర్గ అభివృద్ధికి కీలకం**

**బూత్ లెవెల్ ఏజెంట్లకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దిశానిర్దేశం**




పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29: అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తమ వివరాలు నమోదు చేసుకునేలా మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు సూచించారు. బుధవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో భారతీనగర్, రామచంద్రాపురం డివిజన్ల బీఆర్ఎస్ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఆర్ఎస్ బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేస్తున్నప్పటికీ నమోదు శాతం ఆశించిన స్థాయికి చేరలేదన్నారు. ప్రక్రియ ముగియడానికి మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉన్నందున, ఇంకా నమోదు చేయని ఓటర్లను స్వయంగా కలిసి వివరాలు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఓటు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, పృథ్వీరాజ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# గడువులోపే సర్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలి

**మండల నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓటరు జాబితా సవరణ (సర్ )ఇంచార్జ్ రుద్ర సంతోష్ హరి ప్రసాద్**

సంస్థాన్ నారాయణపూరశీ,జూలై 29(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల కేంద్రం లో సర్ పై మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓటరు జాబితా సవరణ (సర్ )ఇంచార్జ్ రుద్ర సంతోష్ ,రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు హరి ప్రసాద్.బీఎల్ఎలతో సమీక్ష నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, డాకు తండా సర్పంచ్ కె .శ్రీను నాయక్ ఆధ్వర్యంలో బూత్ల వారీగా పురోగతిని పరిశీలించారు. ఆగస్టు 4లోగా మునుగోడు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. అనంతరం మునుగోడు సర్ కాంగ్రెస్ పార్టీ ఓటర్ జాబితా సవరణ ఇంచార్జ్ రుద్ర సంతోష్ కుమార్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గం సర్ సవరణ మొదటి స్థానంలో ఉందని అన్నారు ఇదేవిధంగా కష్టపడితే రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గం సర్ సవరణ మొదటి స్థానంలో ఉంటుంది అని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ సూపర్వైజర్ మల్లగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్రెడ్డి నర్సింహా, మండల కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ లు,స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దుల [illegible] యాదవ్,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్‌లో కూలీ అదృశ్యం



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బుద్వేల్‌లో నిర్మాణంలో ఉన్న హైకోర్టు భవనం వద్ద పనిచేస్తున్న ఓ కూలీ అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం మురళి మహానాడియా (41) కూలీగా పనిచేస్తూ ఇటీవల నుంచి కనిపించకుండా పోయాడు. ఆయన బుద్వేల్‌లోని నూతన హైకోర్టు నిర్మాణ పనుల్లో కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. అదృశ్యమైన మురళి మహానాడియా ఆచూకీ తెలిసిన వారు సమీపంలోని రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ను లేదా స్థానిక పోలీసులను వెంటనే సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఆయన ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో మైత్రి క్లబ్ సేవలు

**నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎండిఆర్ అధినేత మాద్రి పృథ్వీరాజ్**




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29:** 1982లో స్థాపితమైన మైత్రి క్రికెట్ క్లబ్ నాలుగు దశాబ్దాలకు పైగా విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో విశేష సేవలందిస్తోందని పలువురు కొనియాడారు. క్లబ్ 20వ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగగా, అధ్యక్షుడిగా పి. హనుమంత్ రెడ ఉపాధ్యక్షుడిగా ఎన్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్ గిరి గోస్వామి, సహాయ కార్యదర్శిగా అడ్డు, ప్రచార కార్యదర్శిగా ఎస్. సుమన్ లాల్, కోశాధికారిగా మునవ్వర్ హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, 1982 నుంచి క్లబ్ అభివృద్ధికి సేవలందించిన సీనియర్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో మైత్రి క్రికెట్ క్లబ్ మరిన్ని విజయాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.



# ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు

**నిజాంపేట్, జూలై 29 (క్రైమ్ మిర్రర్):** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ సాయి కృష్ణ బృందావనం అపార్ట్‌మెంట్‌లో శ్రీ వ్యాస గురుపూర్ణిమ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. పవిత్ర గురుపూర్ణిమను పురస్కరించుకుని అపార్ట్మెంట్లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో రోజంతా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే సాయిబాబా మూలవిరాట్‌కు ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. రాత్రి శ్రీ గురు చరిత్ర అఖండ పారాయణాన్ని చేపట్టారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో మహా మంగళహారతి ఇచ్చి, విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, ప్రగతి నగర్ నాయకులు భాస్కరాచారి, బోట్ల తిరుపతి, తుమ్మేటి శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్, మెరుగు రమేష్, హరీష్, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి అపార్ట్‌మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీల సహకారం అవసరం

**ఆగస్టు 3తో ప్రత్యేక ఓటరు నమోదు గడువు ముగింపు: ఆర్డీఓ రమణారెడ్డి**



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 29: ప్రత్యేక ఓటరు సవరణ నమోదు (ఎస్ఐఆర్) ప్రక్రియ విజయవంతానికి అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని మిర్యాలగూడ ఓటరు నమోదు అధికారి, ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి కోరారు. బుధవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఆగస్టు 3తో నమోదు గడువు ముగియనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఓటరు నమోదు చేసుకునేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్, డీఏఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు పావని సరోజ, హేమలత, జవహర్, రాగ్యనాయక్, కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగునాయక్, పాతూరి శరత్, సీపీఎం నాయకుడు డి. మల్లేష్, బీజేపీ నాయకులు కన్మతరెడ్డి అశోక్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.

## వాయుగుండ ప్రభావంతో వర్షాలు

### పలు జిల్లాల్లో జోరుగా వానలు

హైదారాబాద్:బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తర ఒడిశా, గంగానది పశ్చిమబెంగాల్ ప్రాంతాలపై కేంద్రీకృతమై పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో మూడ్రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. అటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో మెదక్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు చెప్పారు. ములుగు జిల్లా ఏటూరునాగారంలో అత్యధికంగా 9.64 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 8.11 సెం.మీ, మెదక్‌లో 7.68 సెం.మీ, శంకరంపేటలో 6.71 సెం.మీ, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా పాలెంలలో 6.90 సెం.మీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 6.14 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్టు వివరించారు. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, గురు, శుక్రవారాల్లోనూ బలమైన గాలుల కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఎల్ నినో కారణంగా జూన్, జూలైలో −49 సెం.మీ లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడించాయి. నిరుడు ఇదే సమయానికి 33.3 సెం.మీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ వేధింపులతోనే పెద్ది సుదర్శన్ రెడ్డికి అనారోగ్యం!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు నేతల అనారోగ్య పరిస్థితులను సైతం రాజకీయాలకు వాడుకోవడం విమర్శలకు తావిస్తోంది. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, గులాబీ పార్టీ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా తీవ్ర గుండెపోటుకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆయన విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుంది అన్న విమర్శలు వస్తున్నాయి. అత్యంత క్లిష్టమైన వైద్య అత్యవసర పరిస్థితిని కూడా భద్రత ఉపసంహరణ, ప్రభుత్వ వేధింపులు అంటూ ఆరోపిస్తోంది. ఈ విషయంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన విమర్శలు పై చర్చ నడుస్తోంది. వైద్యపరమైన సమస్యలకు, ప్రభుత్వ సెక్యూరిటీ రివ్యూ కమిటీ నిర్ణయాలకు ముడిపెడుతూ పోలీస్ వ్యవస్థ పై ఒత్తిడి పెంచేందుకు గులాబీ పార్టీ చేస్తున్న ప్రయత్నం విమర్శలు వస్తున్నాయి.

**ఆ కుంభకోణాల గురించి మాట్లాడారని..**

గులాబీ పార్టీలో పెద్ది సుదర్శన్ రెడ్డి సీనియర్ నేత. మొన్న మధ్యాహ్నం పౌర సరఫరాల శాఖకు సంబంధించి కుంభకోణాల గురించి మాట్లాడారు. అందుకే ఆయన గన్మెన్లను, లైసెన్సు రివాల్వర్ను ఉపసంహరించుకొని



మానసిక ఒత్తిడికి గురి చేసారని.. అందుకే ఆయన స్వస్థతకు గురయ్యారంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపణలు చేశారు. అదే సమయంలో కాంగ్రెస్ నేతలు జానారెడ్డి, కొండా మురళి, జగ్గారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి లకు ఎలా భద్రత ఇస్తున్నారంటూ ప్రశ్నించారు. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి నేతలపై వివక్ష కొనసాగుతోందని ఆరోపించారు.

**అంతా పారదర్శకంగానే..**

అయితే ఒక నేత అనారోగ్య కారణానికి కారణం తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం అంటూ భారత రాష్ట్ర సమితి నుంచి విమర్శలు రావడం విశేషం. వాస్తవానికి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. సాధారణ నిబంధనల ప్రకారమే స్టేట్ ఇంటెలిజెన్స్ విభాగం నేతృత్వంలోని సెక్యూరిటీ రివ్యూ కమిటీ పారదర్శకంగా వ్యవహరిస్తోందన్న పేరు ఉంది. నేతలపై బెదిరింపుల తీవ్రత ఆధారంగా భద్రత సమీక్షిస్తూ వస్తోంది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు భద్రత పొందిన మాజీ ప్రజాప్రతినిధులకు ముప్పు లేదని నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే భద్రతను ఉపసంహరిస్తోంది. అయితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఎక్కు పెట్టిన క్రమంలో ఏ చిన్న అవకాశాన్ని విడుచుకోవడం లేదు భారత రాష్ట్ర సమితి. చివరకు ఒక నేత ఆసుపత్రి పాలై అస్వస్థతకు కూడా పోలీసుల నిర్ణయమే కారణమని ఆరోపిస్తుండడం మాత్రం సహేతుకంగా లేదు. పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటును సాకుగా చూపి.. సెక్యూరిటీ నిర్ణయాలను రద్దు చేయాలని లేదా... తమ నేతలకు మళ్లీ గన్మెన్లను కేటాయించాలని పోలీసు యంత్రాంగం పై ఒత్తిడి తెచ్చేలా భారత రాష్ట్ర సమితి వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. అంతకుమించి కూడా ఏమి కనిపించడం లేదు.

# విజయవాడపై జనసేన గురి!

తద్వారా స్పష్టమైన సంకేతాలు పంపిస్తోంది. మొన్నటి ఎన్నికల్లో విజయవాడ నగరంలో జనసేనకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. కానీ మేయర్ పీఠాన్ని దక్కించుకుని తన ముద్ర చాటుకోవాలని చూస్తోంది జనసేన నాయకత్వం. అందుకే వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

**రాజకీయ కేంద్రం..**

ఉమ్మడి రాష్ట్రంలోనైనా, నవ్యాంధ్రప్రదేశ్ లోనైనా విజయవాడకు రాజకీయంగా ప్రత్యేక స్థానం ఉంది. ప్రధానంగా విజయవాడలో పట్టు సాధిస్తే.. చుట్టుపక్కల ఉన్న జిల్లాల్లో ప్రభావం చూపవచ్చు. అందుకే ఆ ఆలోచనతోనే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా.. విజయవాడ పై జనసేన దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో గెలుపొందేందుకు ఇప్పటినుంచి వ్యూహాలు ప్రారంభించినట్లు అర్థం అవుతోంది. ఇటీవల వరుసగా సమావేశాలు అవుతున్నారు జనసేన నేతలు. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మెజారిటీ స్థానాలు దక్కించుకోవాలని.. పొత్తులో భాగంగా కచ్చితంగా విజయవాడ మేయర్ పీఠం కోరుతామని జనసేన అగ్రనేతలు ఆ పార్టీ శ్రేణులకు సూచించినట్లు తెలుస్తోంది.

**ముందుగా మున్సిపల్ ఎన్నికలు..**

ముందుగా మున్సిపల్ ఎన్నికల వైపు కూటమి ప్రభుత్వం మొగ్గు చూపుతోందని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 12 కార్పొరేషన్లతో పాటు 108 మున్సిపాలిటీలు ఉన్నాయి. అయితే ఏడు కార్పొరేషన్లకు సంబంధించి విజయవాడ ను కోరేందుకు జనసేన ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం,, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, కడప, కర్నూలు కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే ఉమ్మడి గోదావరి జిల్లాలతో పాటు విజయవాడ కార్పొరేషన్ ను పొత్తులో భాగంగా కోరాలని జనసేన భావిస్తోంది. ముఖ్యంగా విజయవాడపై పట్టు పట్టాలన్నది ఆ పార్టీ నిర్ణయం. అయితే దశాబ్దాలుగా విజయవాడ కార్పొరేషన్ పై టిడిపి ముద్ర ఉంది. పైగా ఆ పార్టీకి ఎమ్మెల్యేలతో పాటు ఎంపీ కూడా ఉన్నారు. అందుకే క్షేత్రస్థాయిలో అది సాధ్యమా?? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో..



# హస్తం పార్టీలో 'జెన్ జీ' నినాదం!

ఇదే విషయంపై ఇటీవల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడారు. మీడియా ముందుకు వచ్చి ఓపెన్ స్టేట్మెంట్ ఇచ్చారు. దీంతో మిగతా యూత్ ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, పర్ణికా రెడ్డి వర్గీయులు సైతం రంగంలోకి దిగారు. మంత్రి పదవికి వారు అర్హులేనట్టు ప్రచారం మొదలుపెట్టారు. అయితే అధికార కాంగ్రెస్ పార్టీలో ఈ తరహా ప్రచారం మొదలు కావడం అనుమానాలకు తావిస్తోంది. పకడ్బందీగా జెన్ జీ కోణంలో అధికార పార్టీ ప్రయోగాలకు సిద్ధం అయినట్లు అర్థం అవుతుంది. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి సైతం గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం నడుస్తోంది. త్వరలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉండడంతో తమకు అవకాశాలు తప్పకుండా లభిస్తాయని యూత్ ఎమ్మెల్యేలు ఆశతో ఉన్నారు.

**అధికార పార్టీపై ప్రభావం..**

నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై దేశవ్యాప్తంగా ఉద్యమం నడిచిన సంగతి తెలిసిందే. జనతా క్రాక్రోచ్ ఉద్యమం సక్సెస్ కావడంతో.. ఇప్పుడు అంతటా జెన్ జీ ఫీవర్ నెలకొంది. దీని ప్రభావం అన్ని రాజకీయ పార్టీల పై పడింది. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీపై స్పష్టంగా కనిపిస్తోంది. పార్టీలో 30 ఏళ్ల లోపు వారికి ప్రాధాన్యం ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తోంది. తాజాగా ఇదే విషయంపై మెదక్ ఎమ్మెల్యే జెన్ జీ యువకుడైన మైనంపల్లి రోహిత్ వర్గీయులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు చర్చకు దారితీసాయి. జెన్ జీ అయినా రోహిత్ రెడ్డికి వెంటనే విద్యాశాఖ మంత్రిని చేయాలని ఆయన వర్గీయులు డిమాండ్ చేస్తున్నారు. మంత్రివర్గాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రక్షాళన చేసి తల లాంటి యువకులకు అవకాశం కల్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సైతం ఇటీవల తన మనసులో ఉన్న మాటను బయటపెట్టారు. ఇదే తరహాలో జెన్ జీ వయసులో ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యేలైన యశస్విని రెడ్డి, పర్ణిక రెడ్డిల పేర్లను సైతం మంత్రి పదవుల కోసం పార్టీ పరిశీలించే అవకాశం ఉన్నట్లు సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. నేపథ్యంలో రకరకాల చర్చ జరుగుతోంది అధికార కాంగ్రెస్ పార్టీలో.

**సీఎం రేవంత్ కు స్వేచ్ఛ..**

జెన్ జీ కోణంలో ఆలోచన చేస్తున్నాయి రాజకీయ పార్టీలు. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ భిన్న వైఖరితో ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. జాతీయస్థాయిలో ఆ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేకపోతోంది. కానీ ఇటీవల గణనీయమైన మార్పు జరిగింది. సరిగ్గా ఇదే సమయంలో జాతీయ స్థాయిలో జరిగిన ఈ ఆందోళన బిజెపి గ్రాఫ్ ను తగ్గించింది. అందుకే కాంగ్రెస్ పార్టీ జెన్ జీ ని సీరియస్ గా అమలు చేయాలని భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు కూడా టాక్ నడుస్తోంది. మంత్రివర్గ విస్తరణ జరిగితే అందులో యువతకు ఇస్తే మాత్రం సంచలనమే. కాంగ్రెస్ పార్టీలో వినిపిస్తున్న కొత్త వాయిస్ చూసి సీనియర్లు ఆందోళన చెందుతున్నారు. యువతకు మంత్రి పదవులు ఇస్తే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే క్యాబినెట్లో సీనియర్ మంత్రులు ఉన్నారు. విస్తరణలో పదవులు ఆశిస్తున్న వారు సైతం సీనియర్లే. ఈ క్రమంలో రకరకాల చర్చ జరుగుతోంది అధికార కాంగ్రెస్ పార్టీలో. ఎవరికి అవకాశం వస్తుంది? పార్టీ హై కమాండ్ నిజంగా ఆ నిర్ణయం తీసుకుందా? అనే లోతైన చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. మరి కాంగ్రెస్ హై కమాండ్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

# ఉదయ్ కృష్ణారెడ్డి చుట్టూ ఉచ్చు!

(మొదటి పేజీ తరువాయి)

**సస్పెండ్ చేసిన పోలీస్ అకాడమీ..**

ఇప్పటికే అంతర్గత విచారణ చేసిన పోలీస్ అకాడమీ ఆయనను సస్పెండ్ చేసింది. దీంతో ఆయనకు ఐపీఎస్ హోదా వస్తుందా? రాదా? అనేది అనుమానమే. దీనిపై లోతైన చర్చ జరుగుతోంది. ప్రొబేషన్ పీరియడ్ పూర్తికాక ముందే.. ఆయనపై లైంగిక వేధింపులు, తీవ్రమైన శారీరక దాడి, బ్లాక్ మెయిలింగ్ వంటి ఎఫ్ఐఆర్ కేసులు నమోదు కావడం.. చట్టబద్ధమైన అరెస్టు జరగడం వల్ల ఆయన సేవలను రద్దు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేసే అవకాశం ఉంది.

**నిబంధనల ప్రకారం..**

ప్రస్తుతం శిక్షణలోనే ఉన్నారు ఉదయ్ కృష్ణారెడ్డి. అఖిల భారత సర్వీసు నిబంధనల ప్రకారం.. ఒక అధికారి ఇంకా ప్రొబేషనరీ హోదాలోనే ఉన్నప్పుడు సాధారణ అధికారులకు వర్తించే.. సుదీర్ఘమైన డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీల అవసరం ఉండదు. ఐపీఎస్ ప్రొబేషన్ రూల్స్, 1954 లోని రూల్ 12 ప్రకారం.. ప్రో బేషన్ లో ఉన్న ఈ అధికారైన క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడితే.. ఆల్ ఇండియా సర్వీస్కు ఉండాల్సిన మానసిక, నైతిక ప్రవర్తన లోపించిన, తీవ్రమైన నేరారోపణలు



ఎదుర్కొన్న.. కేంద్ర హోంశాఖ వారిని డిస్చార్జ్ చేసే పూర్తి అధికారాన్ని కలిగి ఉంది. అయితే హోం శాఖతోపాటు కార్మిక, శిక్షణ శాఖ కూడా పర్యవేక్షిస్తాయి.

**రిమాండ్ నివేదిక సిద్ధం..**

ప్రస్తుతం ఉదయ్ కృష్ణారెడ్డికి సంబంధించి స్థానిక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. డిజిటల్ ఆధారాలతో పాటు రిమాండ్ నివేదికను సిద్ధం చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ ఈ సమగ్ర నివేదికను హోం శాఖకు పంపుతారు. హోం శాఖ దీనిపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ అభిప్రాయాన్ని కోరుతుంది. వారి ఆమోదాన్ని పొందుతుంది. యుపీఎస్సీ నిబంధనల ప్రకారం నైతిక దిగజారుడుతనం కింద నమోదైన తీవ్ర నేరారోపణల్లో నిజం ఉందని తేలితే మాత్రం ప్రొఫెషనర్ తొలగింపునకు కమిషన్ వెంటనే ఆమోదం తెలుపుతుంది. కచ్చితంగా చర్యలకు సిఫార్సు చేస్తుంది.

# తమిళనాడులో భయపడుతున్న విజయ్!

ఎన్నికలు వచ్చాయి. కానీ నిర్వహించేందుకు సీఎం విజయ్ ఆసక్తి చూపడం లేదు. వచ్చే ఏడాదికి వాయిదా వేసి ఆలోచనతో ఉన్నారు. స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. కానీ డీఎంకే హయాంలో రాష్ట్ర ఎన్నికల అధికారి నియామకం కావడంతో.. ఆమెను తప్పించాలని చూస్తున్నారు విజయ్. కానీ ఆమె రాజీనామా చేసే అవకాశం లేదు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**సాధారణ ఎన్నికలు కాదు..**

తమిళనాడులో సంచలన విజయం సాధించారు విజయ్. తనకు ఉన్న గ్లామర్ ఇమేజ్ తో ఎటువంటి అంచనాలు లేకుండా మెజారిటీ సీట్లు సాధించారు. అధికారానికి కూత వేటు దూరంలో నిలిచారు. కాంగ్రెస్ తో పాటు ఇతర పక్షాల సాయంతో అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగారు. అయితే సార్వత్రిక ఎన్నికల మాదిరిగా ఉండదు స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితి. క్షేత్రస్థాయిలో పనిచేసే క్యాడర్ ఉంటేనే అక్కడ గెలుపు సాధ్యం. గ్రామాల్లో ప్రతిష్టమైన బూత్ స్థాయి యంత్రాంగం, క్షేత్రస్థాయిలో నాయకత్వం లేకపోవడం టివికేకు మైనస్. విజయ్ వెనుకడుగు వేయడానికి అది కూడా ఒక ప్రధాన కారణం.

**లింప్రాంతీయ సమీకరణలు..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాంతీయ సమీకరణలు, క్షేత్రస్థాయిలో వ్యక్తిగత ప్రభావం పనిచేస్తాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన విజయ్ పార్టీ ఇంకా పల్లెల్లో చొచ్చుకొని వెళ్లలేదు. పార్టీ కమిటీలు కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో హడావిడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఇబ్బందికరం అని విజయ్ భావిస్తున్నారు. అందుకే సంస్థాగత నిర్మాణం పూర్తయిన తర్వాతే.. స్థానికంగా బలమైన అభ్యర్థులను బరిలో దించితే కానీ నెగ్గలేమని విజయ్కు తెలుసు. ఎందుకంటే క్షేత్రస్థాయిలో డీఎంకే బలంగా ఉంది. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలను మరో ఏడాది పాటు వాయిదా వేసేందుకు విజయ్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

# రగిలిపోతున్న తమ్మినేని!

అసలు యజమాని ఉండగా.. ఆయన వారసులపేరుతో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి.. అక్రమంగా తన కుమారుడు పేరుతో రాయించుకున్నారని పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనిపై దర్యాప్తు చేసిన పోలీసులు తమ్మినేని సీతారాం తో పాటు ఆయన కుమారుడు, భార్యపై కేసు నమోదు చేశారు. ఏ క్షణంలోనైనా వారి అరెస్టు ఉంటుందన్న ప్రచారం జరిగింది. దీంతో తమ్మినేని కుటుంబంతో సహా పరారయ్యారు. చివరకు హైకోర్టులో ముందస్తు బెయిల్ దక్కడంతో సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియో విడుదల చేశారు. అందులో తమ తప్పు ఏమీ లేదని చెప్పుకొచ్చారు. అయితే ఇంతవరకు తమ్మినేని సీతారాంను జగన్మోహన్ రెడ్డి పరామర్శించలేదని తెలుస్తోంది. అదే సమయంలో మాజీమంత్రి అప్పలరాజును పరామర్శించేందుకు గురు వారం శ్రీకాకుళం వస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. దీంతో తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారట తమ్మినేని సీతారాం.

**నియోజకవర్గ బాధ్యతలను తప్పించి..**

మొన్నటి ఎన్నికల్లో ఆమదాలవలస నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు తమ్మినేని సీతారాం. స్పీకర్ గా ఉన్న ఆయన ఓటమి పాలయ్యారు. అయితే జగన్మోహన్ రెడ్డి ఆమదాలవలస నియోజకవర్గ బాధ్యతల నుంచి తమ్మినేని సీతారాంను తప్పించారు. ఓ ద్వితీయ శ్రేణి నాయకుడికి బాధ్యతలు అప్పగించారు. అయితే నియోజకవర్గ బాధ్యతలను తన కుమారుడు చిరంజీవి వెంకట్ నాగ్ కు అప్పగించాలని కోరారు తమ్మినేని. అయితే ఎన్నికల సమయంలో చూద్దాం అని జగన్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇంతలోనే ఇప్పుడు తమ్మినేని తో పాటు ఆయన కుమారుడు భూ వివాదంలో చిక్కుకున్నారు. దీంతో మాట వరసకైనా జగన్మోహన్ రెడ్డి తమ్మినేనిని పట్టించుకోలేదని తెలుస్తోంది. శుక్రవారం శ్రీకాకుళం వస్తున్న జగన్ నేరుగా అప్పలరాజును పరామర్శించనున్నారు. కేవలం ఆ పర్యటన వరకే షెడ్యూల్ను ఖరారు చేశారు. శ్రీకాకుళం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఆమదాలవలస వైపు చూడకపోవడంతో తమ్మినేని ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

**దువ్వాడ సంఘీభావం..**

మరోవైపు తమ్మినేని సీతారాంను వైసీపీ సస్పెన్షన్ నేత, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి కలిసారు. సంఘీభావం తెలిపారు. ఇప్పటికే దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వ్యవహారం కారణంగా సస్పెన్షన్కు గురైన సంగతి తెలిసిందే. వైసీపీలోకి వచ్చి మళ్లీ పోటీ చేస్తానని నమ్మకంతో ఉన్నారు దువ్వాడ. కానీ పార్టీ నుంచి మాత్రం ఎటువంటి భరోసా లేదు. ఇప్పుడు తమ్మినేని పరిస్థితి కూడా అలానే ఉంది. అందుకే ఆ ఇద్దరు నేతలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను పోటీ పెట్టేందుకు ఇద్దరు నేతలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. అటు కింజరాపు, ఇటు ధర్మాన ఫ్యామిలీలకు వ్యతిరేకంగా ఇద్దరు నేతలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ అదే జరిగితే టిడిపి కూటమికంటే వైసీపీకి డామేజ్ జరగడం ఖాయం.

# తెలంగాణలో దంచి కొడుతున్న వర్షాలు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది ప్రభుత్వం. గత కొద్దిరోజులుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో.. తాజాగా వర్షాలు పడుతుండడంతో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.



**మరో రెండు రోజులపాటు..**

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కొనసాగుతున్నాయి. మరో రెండు రోజులపాటు ఇవి కొనసాగుతాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఉత్తర ఒడిస్సా, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలపై ఏర్పడిన తీవ్రవాయుగుండం బుధవారం నాటికి దక్షిణ జార్ఖండ్, ఉత్తర చత్తీస్గడ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. రుతుపవన ద్రోణి ఒకటి ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు విస్తరించింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ప్రధానంగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అందుకే వాతావరణ శాఖ అధికారులు తీవ్రస్థాయిలో హెచ్చరిస్తున్నారు.

**ఈదురు గాలులు సైతం..**

మరోవైపు తెలంగాణలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ మరో అప్డేట్ ఇచ్చింది. వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని... ఆ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని కూడా పిలుపునిస్తున్నారు. ఒకవేళ బయటకు రావాలనుకున్న వారు తగిన రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అన్ని జిల్లాల యంత్రాంగాలతో మాట్లాడింది. కీలక ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్లు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది.

# కుమారుడు ఎమ్మెల్యే.. కుమార్తె జెడ్పీ చైర్ పర్సన్!

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇద్దరు పిల్లలు డాక్టర్లు కావడం గమనించదగ్గ విషయం. కుమారుడ్ని చీపురుపల్లి ఎమ్మెల్యేగా.. కుమార్తెను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా చేసేందుకు ఆయన పావులు కదుపుతున్నారు. విజయనగరం జిల్లా పై పట్టు కోల్పోకూడదు అని భావిస్తున్నారు. ఆదిశగా చాప కింద నీరుల ప్రయత్నాలు చేస్తున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది.

**అంతటా బొత్స హవా..**

విజయనగరం జిల్లా అంటేనే బొత్స హవా నడుస్తూ వచ్చింది. ఒక సాధారణ పిసిసిఎస్ అధ్యక్షుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు బొత్స. అనతి కాలంలోనే ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా కూడా పదవులు అందుకున్నారు. తనతోపాటు కుటుంబ సభ్యులందరినీ రాజకీయాల్లోకి తెచ్చారు. బొత్స సోదరుడు అప్పల నరసయ్య గజపతినగరం నుంచి.. మరో సోదరుడు అప్పలనాయుడు నెల్లిమర్ల నుంచి.. భార్య ఝాన్సీ లక్ష్మి విజయనగరం ఎంపీగా... మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ చైర్మన్ గా.. ఇలా ఆ కుటుంబ సభ్యులంతా పదవులు చేపడుతూ జిల్లాలో బొత్స హవాను చాటారు. ఇప్పుడు దానిని కొనసాగింపుగా తన ఇద్దరి పిల్లలను రంగంలోకి దింపుతున్నారు బొత్స.

**ఎమ్మెల్యేగా సందీప్..**

బొత్స కుమారుడు సందీప్ వైద్యవృత్తిలో కొనసాగుతున్నారు. విజయనగరంలో ప్రాక్టీస్ పెట్టారు. అవకాశం ఉన్నప్పుడల్లా చీపురుపల్లి నియోజకవర్గంలో పర్యటిస్తూ వస్తున్నారు. శుభకార్యాలకు హాజరవుతున్నారు. పార్టీ శ్రేణులకు పరామర్శిస్తూ వచ్చారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన కార్యక్రమాలకు తరచూ హాజరవుతున్నారు. పార్టీ శ్రేణులతో మమేకమై పనిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో చీపురుపల్లి నుంచి గెలిపించి జగన్ క్యాబినెట్లో మంత్రి పదవి ఇప్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**జడ్పీటిసి గా అనూష..**

మరోవైపు బొత్స కుమార్తె అనూషను సైతం రాజకీయాల్లోకి తెచ్చేందుకు ఆమె తండ్రి నిర్ణయం తీసుకున్నారు. తన భార్య ఝాన్సీ లక్ష్మీ మాదిరిగా కుమార్తె అనూషను తొలత జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా గెలిపించుకోవాలని చూస్తున్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ప్రస్తానాన్ని ప్రారంభించిన ఝాన్సీ లక్ష్మి తరువాత కాలంలో ఎంపీగా గెలిచారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అందుకే ఇప్పుడు కుమార్తె అనూషను సైతం ముందుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా పరిచయం చేసి.. మిగతా పదవులు అందుకునేలా ప్రణాళిక రూపొందించారు. మరి ఇందులో ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.



## బాలల భవిష్యత్తుకు విద్యే పునాది: సర్పంచ్ మందుల నాగయ్య

**కోదాడ జూలై 29 క్రైమ్ మిర్రర్:** కోదాడ : మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని ఎంపీపీఎస్ (హెచ్‌డబ్ల్యూ), పాత గుడిబండ పాఠశాలలో బాలసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ మందుల నాగయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ, “పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మించబడుతుంది. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలి” అని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు బాలసభ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాత గుడిబండ పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి చంద్రకళ, గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జయసింహ రెడ్డి, వార్డు సభ్యులు ఖాజా, సక్రు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు, బాలలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి వెన్నులో 'పీకే' వణుకు!

(మొదటి పేజీ తరువాయి)

తన జన సూరజ్ పార్టీ ద్వారా రంగంలోకి దిగిన ప్రశాంత్ కిషోర్ దెబ్బ తిన్నారు. ఈ బైపోల్లో సత్తా చాటి బీహార్ రాజకీయాలను షేక్ చేయాలని చూస్తున్నారు.

**బిజెపికి కంచుకోట..**

బంకిపూర్ నియోజకవర్గం దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీకి కంచుకోటగా ఉంది. బిజెపి తరఫున వరుసగా గెలుస్తూ వచ్చారు నితిన్ నబీన్. మొన్నటి ఎన్నికల్లో కూడా ఆయన గెలిచారు. అయితే బిజెపి హై కమాండ్ ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక చేసింది. ఆ తరువాత రాజ్యసభ ఎంపీగా వెళ్లడంతో ఆ స్థానం ఖాళీ అయింది. ప్రస్తుతం ఉప ఎన్నిక జరుగుతోంది. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి చతికిల పడింది జన సూరజ్ పార్టీ. అందుకే రాజకీయ అస్తిత్వాన్ని చాటుకోవాలని ప్రశాంత్ కిషోర్ బలంగా భావించారు. బంకి పూర్ నియోజకవర్గం నుంచి సంచలన విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార బిజెపికి ముచ్చెమటలు పట్టిస్తున్నారు.

**ఆ వర్గాలపై గురి..**

ప్రశాంత్ కిషోర్ ప్రధానంగా సైలెంట్ యాంగ్రీ ఓటర్లను, బిజెపి సంప్రదాయ ఓటు బ్యాంకు పై గురిపెట్టారు. ఇంకోవైపు నిరుద్యోగం, స్థానిక మౌలిక సదుపాయాల కొరత, ఇటీవల దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీ పేపర్ లీకేజీ వివాదం తీవ్ర అసంతృప్తిని రగిలించాయని పీకే భావిస్తున్నారు. నిశ్శబ్ద విప్లవాన్ని, ఆగ్రహాన్ని తన వైపు తిప్పుకొని బిజెపి ఓటు బ్యాంకుకు గండి కొట్టాలని చూస్తున్నారు. సుడిగాలి పర్యటనలు చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బిజెపి అభ్యర్థి పై సవాళ్లు విసురుతూ తానే ప్రధాన పోటీదారుడుగా



రేసులో ఉన్నట్లు సంకేతాలు పంపిస్తున్నారు.

**సర్వశక్తులు ఒడ్డుతున్న బిజెపి..**

అధికార బిజెపి ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సొంత నియోజకవర్గ కావడం, యువనేత నీరజ్ కుమార్ సిన్హాను బరిలో దించడంతో ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడం బిజెపికి ప్రతిష్టాత్మకంగా మారింది. నితిన్ నవీన్ తో పాటు ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, రవిశంకర్ ప్రసాద్, సినీ నటులు మనోజ్ తివారి, పవన్ సింగ్, చిరాగ్ పాస్వాన్ వంటి అగ్రనేతులను రంగంలోకి దించుతోంది. మరోసారి భారీ మెజారిటీ సాధించేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. మరోవైపు ఆర్ జె డి అభ్యర్థి రేఖ గుప్తా సైతం తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఈ త్రిముఖ పోటీలో విజయం ఎవరికి వరిస్తుందో చూడాలి.



## గురు పౌర్ణమి సందర్భంగా ఫతే నగర్ లో పలు సాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

**బాలానగర్, జూలై 29 (క్రైమ్ మిర్రర్):** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫతే నగర్ డివిజన్ పరిధిలోని వివిధ సాయిబాబా దేవాలయాలను మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులతో కలిసి సాయిబాబాకు అభిషేకం,పాదపూజ, అర్చనలు చేసి, గురువుల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గురువు యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పే పవిత్రమైన రోజు గురు పౌర్ణమి. సాయిబాబా చూపిన సర్వ మానవ సేవ, సహనం, సమానత్వ సందేశాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి. ఫతేనగర్ డివిజన్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆరోగ్యంగా ఉండాలని బాబా వారిని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయాలను రంగురంగుల పూలతో అలంకరించి, ప్రత్యేక హారతులు, భజనలతో వాతావరణం భక్తిమయంగా మారింది. ఈ కార్యక్రమంలో కంచి బిక్షపతి, సుదర్శన్, వెంకటేష్, కరుణాకర్, సాంబ, శివ రెడ్డి, సురేందర్ నాయుడు, కిరణ్, గోపాల్ తదితరులు పాల్గొనారు.

# ఆస్బెస్టాస్ కాలనీ లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**కూకట్ పల్లి, జూలై 29 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజక వర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ లో శ్రీ సీత రామలింగేశ్వర స్వామి, సాయి బాబా ఆలయంలో బుధవారం గురుపౌర్ణమి సందర్భంగా సాయి బాబుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు షిరిడి సాయిబాబా దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తుల సాయి నామస్మరణంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు శివ కేశ్వర్, సంపత్, నర్సిములు, భాస్కర్ రెడ్డి, సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజ్ , క్రాంతి, జగన్మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యంలో పులుల పాత్ర కీలకం

**అంతర్జాతీయ పులుల దినోత్సవ శుభాకాంలు తెలిపిన పవన్**

అమరావతి:జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవుల పరిరక్షణలో భాగస్వాములైన ప్రకృతి ప్రేమికులందరికీ అంతర్జాతీయ పులుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పులుల సంరక్షణలో దేశానికే ఆదర్శంగా ఏపీని నిలిపామని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. తూర్పు కనుమల్లో పులుల పునరుజ్జీవం వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. నల్లమలలో పులి గర్జన శాశ్వతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పులి కేవలం మన జాతీయ జంతువు మాత్రమే కాదని, మన దేశ అటవీ సంపదకు, జీవ వైవిధ్యానికి, పర్యావరణ సమతుల్యతకు ప్రతీక అని ఉద్ఘాటించారు. ప్రపంచ పులుల దినోత్సవం 2010లో పులుల సంరక్షణ కోసం అంతర్జాతీయ సమాజం తీసుకున్న సంకల్పాన్ని మనకు గుర్తు చేస్తుందని తెలిపారు. అదే సమయంలో పులుల పరిరక్షణలో మన దేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన తీరును గుర్తు చేస్తుందని అన్నారు. 'ప్రాజెక్ట్ టైగర్' వంటి దూరదృష్టితో కూడిన కార్యక్రమాల ఫలితంగా నేడు ప్రపంచంలోని పులుల్లో దాదాపు 75 శాతం మన దేశంలో నివసిస్తున్నాయని చెప్పుకొచ్చారు.



**పిల్లికి చెలగాటం...ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుగా మన పరీక్షల విధానం మారింది. ఇటీవల నీట్ ప్రవేశ పరీక్షల లీక్‌తో మన పరీక్షల విధానం ఎంత డొల్లగా ఉందో తేలిపోయింది. డబ్బులకు కక్కుర్తి పడే లెక్చరర్లు ఉండడం దౌర్భాగ్యం. విద్యార్థులు ఏమైతేనేమి మనకు కాసులు రాలుతున్నాయని పేపర్లను లీక్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలి నీట్ పేపర్ లీక్‌తో కాక్రోచ్ పార్టీ ఉద్యమించడం, అంతే స్పీడ్‌గా ఇప్పుడు పార్లమెంటులో పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చ సాగుతోంది. ఈ చర్చలో గమనించిన విషయమేమిటంటే విపక్షాలకు కూడా పకడ్బందీ విధానం ఎలా అమలు చేయాలన్న దానిపై అవగాహన లేదని తేలిపోయింది. చర్చలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, గగోయ్, అఖిలేశ్ యాదవ్‌లు విమర్శలు చేశారే తప్పబీ**

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అసవరమైన సూచనలు చేయలేక పోయారు. కాక్రచ్ ఉద్యమాన్ని ముందుకేసుకుని ప్రభుత్వాన్ని తూర్పారాబట్టడం మాత్రమే చేస్తున్నారు. పరీక్షలను ఎలా పకడ్బందీగా ఎలా నిర్వహించాలో నిర్మాణాత్మక సూచనలు చేయలేదు. ప్రభుత్వం కూడా ఎంతసేపు శిక్షలపైనే దృష్టి పెట్టింది తప్ప, పరీక్షలను పక్కాగా నిర్వహించడం ఎలా అన్నదానిపై దృష్టి సారించడం లేదు. నిజంగానే ఆదరాబాదరాగా తెచ్చిన ఈ బిల్లులో కఠిన శిక్షలతో పాటు, పరీక్షలను సంస్కరించే విధంగా నిబంధనలు పొందుపర్చాలి. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే మంత్రి రాజీనామాతోనే భ్రష్టుపట్టిన మన దేశ విద్యా వ్యవస్థ మారిపోదు. పరీక్ష పేపర్ లీకేజీలు, అవకతవకలు, అవినీతి వంటి సమస్యలు తొలగిపోవాటంలే పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ఎందుకంటే పేపర్ లీకేజీలకు మూలం డబ్బుల మాయగా ఉంది. ఈజీగా డబ్బు సంపాదించే క్రమంలో ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు. మెడికల్ కాలేజీల ప్రవేశానికి లక్షల మంది రాసే పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చట్టబద్ధతను సమీక్షించాలి. వాస్తవానికి ఎన్టీఏ అనేది ఒక అకడమిక్ బాడీ కూడా కాదని ఎంతమందికి తెలుసు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన సంస్థ అంతకన్నా కాదు. కేవలం కేంద్ర ప్రభుత్వ నియామక సంస్థ మాత్రమే అని ఇక్కడ గుర్తించాలి. దానికంటూ స్వతంత్రత, స్వయంప్రతిపత్తి ఏమీ లేవు. అలాంటి సంస్థకు దేశంలోని నీట్‌తో సహా అనేక ప్రవేశ పరీక్షలను, పోటీ పరీక్షలను నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం

## పరీక్షల బిల్లుతో సమస్య సమిసిపోయేనా?

అప్పగించింది. ఈ కారణంగా దేశ విద్యారంగాన్నంతా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి తెచ్చుకునే అధికారాల కేంద్రీకరణ విధానం. అందువల్లనే పరీక్షలలో అక్రమాలు, అవకతవకలు, అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయి. నీట్ కోచింగ్ సెంటర్స్‌ను నిర్వహిస్తున్న వారే నీట్ పేపర్ సెట్టర్స్‌గా అవతారమెత్తారంటే ఎన్టీఏ కేంద్రంగా కోచింగ్ మాఫియా ఏ స్థాయిలో బలంగా వేళ్లూనుకుందో చెప్పవచ్చు. ఈ విధమైన వేల కోట్ల రూపాయల అవినీతి వ్యాపారం సాగుతుఓంది. అధికారుల అండదండలు లేకుండా ఇది జరు9గుతందని అనుకోవడానికి లేదు. అందువల్ల ఈ ఎన్‌టిఎ స్థానంలో ప్రస్తుతం బిల్లు ఏ ర కంగా ఉంటుందో తెలియదు. పార్లమెంటులో చర్చ సాగుతున్నా సీరియస్‌నెస్ కానరావడం లేదు. బిల్లులో కేంద్రాన్ని విమర్శించడం తప్ప నిర్మాణాత్మక సూచనలు చేయడంలో విపక్ష పార్టీలు విఫలం అయ్యాయి. కావున ఎన్టీఏ ఉనికిని, దాని చుట్టూ బలంగా అల్లుకొని ఉన్న అవినీతి చట్రాన్ని బ్రద్దలు కొట్టాలి. లేదంటే కంటితుడుపు చర్యగా పేపర్ లీకేజీలో దళారి పాత్ర పోషించిన కొద్దిమంది నేరస్తులను బలి ఇవ్వడం, ఎన్టీఏలోని కొద్దిమంది అధికారులను తొలగించడం వంటి కసరత్తుగా మిగిలి పోతుంది. ఇంత ఆగ్రహం, ఆందోళన చెలరేగిన నేపథ్యంలో అసమర్థ ఎన్టీఏను రద్దుచేసి, తిరిగి రాష్ట్రాల స్థాయిలోనే మెడికల్ అడ్మిషన్స్‌కు ప్రవేశ పరీక్ష నిర్వహించాలనే డిమాండ్ ను కూడా

పునఃపరిశీలించడం అవసరం. ఉమ్మడి జాబితాలోని విద్యపై రాష్ట్రాల హక్కులను హరిస్తున్న, రాజ్యాంగ ఫెడరల్ సూత్రాలను కాలరాస్తున్న విద్యా కేంద్రీకరణ విధానానికి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. పేపర్ లీకేజి సమస్య అనేది నేడు కొత్తగా తలెత్తినది కాదు. గతంలో కూడా మెడికల్, ఇంజినీరింగ్, వంటి కోర్సులకు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలోనూ అక్రమాలు, అవకతవకలు, లీకేజీలు చోటుచేసుకున్నాయి. చదువులంటే మెడికల్, ఇంజినీరింగ్, కంప్యూటర్, బిజినెస్ మేనేజ్‌మెంట్, సరికొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ కోర్సులు అన్న భావన బలపడి పోయింది. జేఈఈ, నీట్ పరీక్షలలో మంచి ర్యాంకులు పొందడమే మహా యజ్ఞమైంది. మిగతావన్నీ కొరగానివిగా, అర్భకుల చదువులుగా భావించే అపోహ బలపడ్డాయి. ఇదే అదనుగా కోచింగ్ సెంటర్లు పుట్టుకు వచ్చాయి. కోటళ్లల్లో వ్యాపారాలు సాగుతున్నాయి. ప్రభుత్వాలు విద్యను ఒక వ్యాపార సరుకుగా మార్చేశాయి. ప్రైవేట్ రంగం విజృంభించడానికి ఇలాంటి నీట్ పరీక్షల విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. దీనికితోడు సమాజంలో నిరుద్యోగం, ఉపాధి లేమి అంతకంతకూ పెరుగుతుండడంతో పిల్లల భవిష్యత్తు యెడల అంతులేని అభద్రతాభావం తల్లిదండ్రులను వెంటాడుతోంది. ఈ పరిస్థితులే కార్పొరేట్ విద్యకు, కోట్ల వ్యాపారానికి, కోచింగ్ సెంటర్ల మాఫియా ముఠాలకు కేంద్రాలుగా మారాయి. పిల్లల చదువులు, వారి భవిష్యత్తు పట్ల సమాజంలో ఎంతో ఆసక్తి, ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ఒక బలమైన ప్రజా ఉద్యమం ద్వారానే మన దేశ విద్యా వ్యవస్థను మార్చడం సాధ్యమవుతుంది. కొత్తగా తీసుకుని వస్తున్న బిల్లు వల్ల మంచి ఫలితాలు వస్తాయని చెప్పడానికి లేదు. లీకులకు అలవాటు పడ్డవారు ఎలాంటి శిక్షలకైనా తెగిస్తారు. కోర్టుల్లో బెయిల్ పొందడం వంటి వెసలుబాట్లను ఉపయోగించుకుంటారు. అందువల్ల సమగ్ర విద్యావిధానంపై చర్చించి, విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలకు నడుంబిగించాలి. కనీసం విపక్షాలయినా ఈ బిల్లు సందర్భంలో ప్రమాణాలపై చర్చివుంటే బాగుంటుంది.

# మంచి మనసులు ఉంటే సరిపోతుందా?



**మంచి మనిషిగా జీవించు ,పదిమందికీ మేలు చేయు సమాజంలో పౌరుడిగా కాలు మోపిన ప్రతి ఒక్కరికీ బాల్యం నుంచే కుటుంబం, పాఠశాల, పెద్దల ద్వారా లభించే ప్రాథమిక సందేశమిది. సత్యం, ధర్మం, నిష్కాపట్యత, కరుణ, మానవీయ విలువలు వంటి నైతిక సూత్రాలను మన మనస్సుల్లో నూరిపోయడం నిరంతరం జరుగుతున్న ప్రక్రియే.**


అయితే, వర్తమాన సామాజిక పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్న ప్పుడు ఒక ప్రాథమిక ప్రశ్నావళి మేధావులను, సామాన్యులను తీవ్రంగా వేధిస్తోంది. కేవలం మంచి వ్యక్తుల సంఖ్య పెరిగినంత మాత్రాన, సన్మార్గంలో పయనించే ఉత్తమ సమాజం ఆటోమేటిక్‌గా ఆవిర్భవిస్తుందా? లేక సామాజిక చట్రంలో సానుకూల పరివర్తన తీసుకురావడానికి వ్యక్తిగత వర్తనకు మించిన విశాలమైన కారకాలు, వ్యూహాత్మకమైన కార్యాచరణ అవసరమవుతాయా? ప్రస్తుత సంక్షోభ సమయాల్లో ఈ యక్షప్రశ్నకు శాస్త్రీయమైన, వ్యవస్థాగతమైన సమాధానాన్ని అన్వేషించడం అత్యంత ఆవశ్యకమైన అంశంగా మారింది.నిస్సందేహంగా నిబద్ధత కలిగిన పౌరులు లేని ఏ సమాజమూ నిలదొక్కుకోలేదు. ప్రతి గ్రామ పరిధిలో, నగరంలో, గల్లీ వీధిలో ఆత్మావలోకనంతో నిరుపద్రవంగా బతికే మానవతావాదుల ఉనికి వల్లే ప్రస్తుత సామాజిక వ్యవస్థ కొనసాగుతోంది. రహదారి దాటించే దిశగా చేయూతనందించే యువతరం, నిరుపేదల ఆకలి తీర్చే ధార్మిక వర్తకులు, ప్రలోభాలకు లొంగకుండా విధినిర్వహణలో పారదర్శకత చూపించే ప్రభుత్వ ఉద్యోగులు వీరందరూ సామాజిక ప్రగతికి అసలైన వెన్నుముక లాంటివారు. అయితే, పత్రికా దృక్కోణంలో విశ్లేషిస్తే, ఈ వ్యక్తిగత నిబద్ధత అనేది కేవలం ఒక నిర్మాణాత్మక పునాది మాత్రమే తప్ప, పరిపూర్ణమైన భవనం కాజాలదు. పునాది ఎంత బలమైనదైనప్పటికీ, దానిపై నాణ్యమైన గోడలు, రక్షణ ఇచ్చే ప్రాకారం, సురక్షితమైన పైకప్పు నిర్మించకపోతే ఆ గృహం నివాసయోగ్యం కాదు. అలాగే, ఒకవైపు వ్యక్తిగత స్థాయిలో నైతిక విలువలు ఉన్నప్పటికీ, సమాజాన్ని నడిపించే వ్యవస్థలు, చట్టాలు, శాసనసభలు, నిఘా సంస్థలు సక్రమంగా పనిచేయకపోతే, ఆ సమాజం సుపరిపాలన దిశగా అడుగులు వేయడం దుర్భరమవుతుంది.

ఒక క్షేత్రస్థాయి ఉదాహరణను పరిశీలిద్దాం. ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఒక అధికారి వ్యక్తిగతంగా అత్యంత నిజాయితీపరుడు కావచ్చు. కానీ ఆ శాఖాయంత్రాంగంలో లంచగొండితనం లేకపోతే ఏ ఫైలూ ము ముందుకు కదలని దారుణమైన వాతావరణం నెలకొని ఉంటే, ఆ ఒక్క ఉద్యోగి మంచితనం వల్ల పౌరులకు లభించే సత్ఫలితాలు అత్యల్పమే. అవినీతి, స్వార్థం రాజ్యం ఏలే దుర్భర వ్యవస్థల్లో ఒంటరిగా పోరాడే నిబద్ధత కలిగిన వ్యక్తి తరచూ తీవ్రమైన నిరాశకు గురవుతాడు, లేదా కాలక్రమేణా ఆ లంచగొండి వ్యవస్థలో తానూ ఒక భాగస్వామిగా మారిపోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విషయమై గతంలో మహాత్మా గాంధీ పేర్కొన్నట్లు మానవుల మానసిక ధోరణిని, వ్యక్తిగత స్వభావాన్ని మార్చడం ఎంత కీలకమో, వారిని దైనందిన జీవితంలో నడిపించే సామాజిక, రాజకీయ వ్యవస్థలను ప్రక్షాళన చేయడం కూడా అంతే ప్రాధాన్యత కలిగిన అంశం. చట్టం ముందు పౌరులందరూ సమానులే అనే రాజ్యాంగ సూత్రం వాస్తవ రూపం దాల్చాలంటే, న్యాయవ్యవస్థ, రక్షణ రంగాలు, పోలీసు శాఖ, ఐఏఎస్ పరిపాలనా యంత్రాంగం అత్యంత జవాబుదారీతనంతో వ్యవహరించాల్సి ఉంటుంది.సమాజంలో మరొక ప్రతికూల ధోరణి కూడా విస్తృతంగా కనిపిస్తోంది. అది నిష్క్రియ మంచితనం అనగా, ఒక పౌరుడు తాను ఎటువంటి అక్రమాలకు, తప్పులకు పాల్పడడు. కానీ, తన కళ్లముందే దారుణమైన అన్యాయం లేదా అక్రమం జరుగుతున్నప్పుడు స్వార్థంతో మౌనాన్ని ఆశ్రయిస్తాడు. నేను నీతిమంతుడిని, నాకేమి పట్టింది? అనుకునే ఈ పౌర ఉదాసీనత సమాజానికి కోలుకోలేని తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. నిజమైన మంచితనం అంటే కేవలం వ్యక్తిగత నేరాలకు దూరంగా ఉండటం మాత్రమే కాదు; సమాజంలో అన్యాయం జరుగుతున్నప్పుడు దాన్ని ధైర్యంగా నిలదీసే నైతిక స్థైర్యాన్ని కలిగి ఉండటం. అవినీతిపై గళమెత్తడం, అక్రమాలను ప్రశ్నించడం, బాధితులకు అండగా నిలవడం ఇవన్నీ క్రియాశీల మంచితనానికి నిజమైన నిదర్శనాలు. సామాజిక పరివర్తన సిద్ధించాలంటే ఈ మంచితనం అనేది నిశ్శబ్ద స్థితి నుంచి సామూహిక రాజకీయ, సామాజిక చైతన్యంగా రూపాంతరం చెందాల్సి ఉంది.సామాజిక వికాసానికి ప్రాథమిక పునాది విద్యావ్యవస్థలోనే ఉంది. కేవలం నైతిక సూత్రాల బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనా ధోరణి , పౌర బాధ్యతలు, హక్కులపై పూర్తి అవగాహన పెంపొందించేలా విద్యాప్రణాళికలు ఉండాలి. మరోవైపు, స్పష్టమైన దార్శనికత కలిగిన నాయకత్వం లేని సమాజంలో మంచి మనుషులు కూడా దిశానిర్దేశం లేక నిరుత్సాహపడతారు. సరైన మార్గంలో నడిపించే రాజకీయ, సామాజిక నాయకులు, స్ఫూర్తిప్రదాతలు రూపుదిద్దుకున్నప్పుడే మార్పు సాధ్యమవుతుంది.సమగ్ర పరిశీలన అనంతరం తేలేదేమిటంటే ఉత్తమ సమాజానికి మంచి మనుషులు చాలారా? అనే రొటీన్ ప్రశ్నకు ప్రామాణిక సమాధానం,వారంతా ప్రాథమికంగా అవసరమే, కానీ ఆ ఒక్కటి మాత్రమే సరిపోదు. నీతివంతులైన పౌరులు లేకుండా సుదృఢ వ్యవస్థలను నిర్మించలేం. అలాగే, చట్టబద్ధమైన పరిపాలనా వ్యవస్థలు లేకుండా సామాన్యుల నైతిక ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేవు. ఇవి ఒకే నాణేనికి ఉన్న రెండు వైపుల వంటివి. పౌరుల నైతిక ప్రవర్తన, పారదర్శకమైన సామాజిక వ్యవస్థలు చెయ్యి చెయ్యి కలిపి పయనించినప్పుడే గుణాత్మక మార్పు సాధ్యపడుతుంది. ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం నుంచి, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా గొంతు వినిపించే వరకు ప్రతి కార్యాచరణ ఇందులో భాగమే. మంచి పౌరులు సమాజానికి కాంతి కిరణాలైతే, బలమైన వ్యవస్థలు ఆ వెలుగులను కాపాడే దీపస్తంభాలుగా పనిచేస్తాయి. ఈ రెండింటి కలయికతోనే ప్రజాస్వామ్య భారతదేశంలో స్వచ్ఛమైన సమాజ స్వప్నం సాకారమవుతుంది.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# మునుగోడు విద్యుత్ శాఖలో అలజడి..




A. E Electricity Narendar Reddy. Munugo...
Date: July 29, 2026
To,
The Superintending Engineer (SE / Operation),
Nalgonda Circle,
TSSPDCL.
From:
S.Narendher
Assistant Engineer (AE / Operation),
Operation Section, Munugode.
Subject: Resignation from the post of AE / Operation / Munugode – Reg.
Respected Sir,
I am writing to formally submit my resignation from the post of Assistant Engineer (AE / Operation / Munugode), effective from [Date, e.g., today's date or your intended last working date].
I am taking this drastic step due to continuous workplace mental harassment and torture by JLM Ashok and CL Venkanna over the past several days. Their ongoing behavior has made it impossible for me to discharge my duties effectively and peacefully, severely affecting my personal well-being and professional performance.
Despite my best efforts to handle the operational responsibilities of the section smoothly, the hostile environment created by the aforementioned individuals leaves me resignation.
I request you to kindly accept my resignation, relieve me from my duties at the earliest, and initiate an appropriate inquiry into this matter.
Thanking you,
Yours faithfully,
(Signature)
S.Narendher
AE / Operation / Munugode




**ఏఈ రాజీనామా లేఖపై ముమ్మర చర్చ!**

**సోషల్ మీడియాలో ప్రత్యక్షమైన ఏఈ లేఖ**

**ఎస్ ఈ ఆమోదించారా..! ఏఈ లేఖను**

**అసలు మునుగోడు విద్యుత్ శాఖలో ఏమి జరుగుతుంది.?**

**ఎవరి తప్పిదం..ఎవరు ?**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** నల్లగొండ జిల్లా మునుగోడు విద్యుత్ శాఖలో జరుగుతున్న పరిణామాలు ప్రస్తుతం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారాయి. మునుగోడు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఎస్ నరేందర్ తన పదవికి రాజీనామా చేస్తూ ఉన్నతాధికారులకు లేఖ రాయడం, ఆ లేఖ సోషల్ మీడియాలో వైరల్ కావడం పలు అనుమానాలకు, చర్చలకు దారితీస్తోంది.

**సోషల్ మీడియాలో ప్రత్యక్షమైన రాజీనామా లేఖ**

సాధారణంగా శాఖాపరమైన లేఖలు అధికారిక మార్గాల్లో వెళ్లాల్సి ఉండగా, ఏఈ రాజీనామా లేఖ ఒక్కసారిగా సోషల్ మీడియా వేదికలపై ప్రత్యక్షం కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. అసలు ఈ లేఖను సోషల్ మీడియాలో ఎవరు పెట్టారు? ఏఈ స్వయంగా పోస్ట్ చేశారా లేక శాఖలోని అంతర్గత విభేదాల వల్ల బయటకు వచ్చిందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

**ఎస్ఈ (రాజు) ఆమోదించారా...?**

ఏఈ సమర్పించిన ఈ రాజీనామా లేఖను నల్లగొండ సూపరింటెండింగ్ ఇంజనీర్ (రాజు) పరిశీలించి ఆమోదించారా లేదా అనేది ఇంకా అధికారికంగా స్పష్టత రావలసి ఉంది. ఉన్నతాధికారులు దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

**అసలు మునుగోడు విద్యుత్ శాఖలో ఏం జరుగుతోంది?**

గత కొంతకాలంగా మునుగోడు విద్యుత్ శాఖలో కింది స్థాయి సిబ్బందికి, పైస్థాయి అధికారులకు నడుమ సమన్వయ లోపం ఉందా? లేక పని ఒత్తిడి, రాజకీయ,శాఖాపరమైన ఒత్తిళ్లే ఈ పరిస్థితికి కారణమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎవరి తప్పిదం..?**

శాఖలో జరుగుతున్న లోపాలు లేదా పొరపాట్లకు కింది స్థాయి సిబ్బంది బలిపశువులు అవుతున్నారా? లేక పైస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపమా అనేది తేలాల్సి ఉంది.

**ప్రజాసమస్యలపై ప్రభావం**

అధికారుల మధ్య సమన్వయం దెబ్బతింటే అది అంతిమంగా వినియోగదారులు, రైతుల విద్యుత్ సరఫరాపై ప్రతికూల ప్రభావం చూపుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం మునుగోడు మండలములో విద్యుత్ శాఖ తీరుపై, ఏఈ రాజీనామా ఉదంతంపైనే విపరీతమైన చర్చ నడుస్తోంది. ఈ వివాదంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలను వెల్లడించి, స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మాదాపూర్‌లో ఎఫ్‌టీఎల్ భూమిపై 'కబ్జా' కలకలం..!

## హైడ్రా కూల్చివేతలు ఒకవైపు... బడాబాబుల భూదాహం మరోవైపా?



**హైదరాబాద్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఒకవైపు చెరువులు, ఎఫ్‌టీఎల్ భూములను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రా ద్వారా భారీ ఎత్తున కూల్చివేతలు చేపడుతుంటే, మరోవైపు మాదాపూర్‌లోని విలువైన ఎఫ్‌టీఎల్ భూమిపై ఆక్రమణ ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ బాధితులు చేస్తున్న ఆరోపణలు సంచలనంగా మారాయి.మాదాపూర్ సర్వే నంబర్ 65లో, ఐటీసీ కోహినూర్ హోటల్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో గత 20 ఏళ్లుగా జీవనోపాధి సాగిస్తున్న దుకాణాలను తొలగించి, ఓ ప్రముఖ నిర్మాణ సంస్థకు అనుకూలంగా భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతోందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నప్పటికీ, నిబంధనలను పక్కనబెట్టి వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితుల కథనం ప్రకారం, ఈ వ్యవహారంలో హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా అధికార యంత్రాంగం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తమవుతోంది. రెండు దశాబ్దాలుగా జీవనోపాధి సాగిస్తున్న తమను ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా ఖాళీ చేయించే ప్రయత్నం జరుగుతోందని వారు చెబుతున్నారు.దుకాణదారుల సంఘం అధ్యక్షుడు కడారి గంగారం యాదవ్ మాట్లాడుతూ, ఐదేళ్లుగా న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేసి, అక్రమంగా షాపులను తొలగించే చర్యలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఈ వ్యవహారం తీవ్ర చర్చకు దారితీసింది. ఎఫ్‌టీఎల్ భూముల పరిరక్షణ పేరుతో ఒకచోట కూల్చివేతలు, మరోచోట ఆక్రమణల ఆరోపణలు రావడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# గడువులోపే సర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలి

**మండల నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**బీఎల్‌ఏ-2లు ఉత్సాహంగా పనిచేసి ప్రతి ఓటరికి చేరువ కావాలి**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి జులై 29 క్రైమ్ మిర్రర్:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సార్ ఓటర్ల సర్వే ప్రక్రియను వనపర్తి నియోజకవర్గంలో నూరు శాతం విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.మండల స్థాయి నాయకులు ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, బీఎల్‌ఏ-2 ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పూర్తి ఉత్సాహంతో పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బుధవారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి కార్యకర్తే బలమని అన్నారు పార్టీ కోసం అందరూ ఐక్యతతో, క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేసినప్పుడే విజయాన్ని సాధించగలమని పేర్కొన్నారు. ప్రస్తుతం సర్ ప్రక్రియకు సమయం చాలా తక్కువగా ఉన్నందున మనకు ఉన్న గడువులోనే 100 శాతం నమోదు పూర్తి చేయడం ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బీఎల్‌ఏ-2 ప్రతినిధులు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపించాలని సూచించారు. మండల నాయకులు ప్రత్యేక దృష్టి సారించి, బీఎల్‌ఏ-2ల పనితీరును ప్రతిరోజూ సమీక్షించాలని, అవసరమైన చోట మార్గనిర్దేశం చేయాలని అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జ్ శత్రురావు బుజ్జి, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, బీఎల్‌ఏ-2 ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595


# కరెంట్ కోతలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకుల ధర్నా

**కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్లే విద్యుత్ కోతలు**

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్**



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** కరెంటు కోతలతో తెలంగాణ రాష్ట్రంలోని రైతులు అల్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు . బుదవారం పాలకీడు మండల కేంద్రంలోని కరెంటు సబ్ స్టేషన్ దగ్గర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కరెంటు కోతలతో అల్లాడుతున్న రైతులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం కేసీఆర్ రైతులను రాజులు చేయడం కోసం రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను రాష్ట్రంలో ఉన్న రైతులకు అందించి రాష్ట్ర ప్రజలను కన్నబిడ్డల్లాగా చూసుకున్నారనీ ,కానీ ప్రస్తుత కాలంలో కాలందించిన కరువు కన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెచ్చిన కరువే రైతులను కన్నీరు పెట్టిస్తుందని మండిపడ్డారు. రైతులకు 10 గంటల కరెంట్ కూడా ఇవ్వలేకపోతున్నారు అని ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ పార్టీ రైతులకు 24 గంటల కరెంటును ఇవ్వని పక్షంలో అన్ని సబ్ స్టేషన్లలో అధికార పార్టీ నాయకులను కలుపుకునే భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు మా నాయకుల సూచనల మేరకు నిర్వహించబోతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద నాగయ్య, గణపతి రెడ్డి, హరి నాయక్, సైదిరెడ్డి, రావుల కొండలు గౌడ్,కొండ శ్రీను, బాలరాజు,వీరబాబు, కోటేశ్వరరావు, వెంకన్న ,నరేష్, మధు,అఖిల్ రెడ్డి ,రవి, మరియదాసు,ప్రశాంత్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు మృతి

గండిపేట(క్రైమ్ మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతి కాలనీ ప్రాంతంలో చెప్ప దుర్గాప్రసాద్ (4) అనే బాలుడు తన తల్లిదండ్రులు నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద మేస్త్రీ పనులు చేస్తుండగా బయట ఆడుకుంటున్నాడు. ఈ సమయంలో టిఎస్07హెచ్ఆర్9683 నంబర్ గల మారుతి బలెనో కారు నిర్లక్ష్యంగా నడపడంతో బాలుడిని ఢీకొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రమాదంలో బాలుడికి తీవ్ర తలకు గాయం అయింది. బాలుడిని వెంటనే అతని తల్లిదండ్రులు అత్తాపూర్‌లోని జాయ్ ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి తండ్రి చెప్ప సత్యనారాయణ ఫిర్యాదు మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు నమోదు చేసి, కారు డ్రైవర్ పవార్ మధు పై కేసు నమోదు చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## అంగరంగ వైభవంగా షిరిడి సాయి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

**వనపర్తి జులై 29 క్రైమ్ మిర్రర్:** ఆషాఢ శుక్ల పక్షం శుద్ధ పూర్ణిమ, వ్యాస పూర్ణిమ.గురు పౌర్ణమి. పురస్కరించుకొని పెబ్బేరు శ్రీ శ్రీ షిరిడి సాయి ఆలయంలో సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాముహిక సాయి సత్య వ్రతం వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం కాగడా హారతి సాయినాథునికి అభిషేకం , గణపతి పూజ, నవగ్రహ పూజ, సాముహిక సాయి సత్య వ్రతం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి మీదివేముల గురురాజాచార్యులు, నవీనాచార్యులు మాట్లాడుతూ గురు పౌర్ణమి అనేది భారతీయ సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైనది పర్వదినం ఆషాడం మాస పౌర్ణమి రోజున ఎ మహోత్సవాన్ని జరుపుకుంటే చాలా మంచి జరుగుతుందని తెలిపారు ఈ రోజున మానవులకి జ్ఞానం సంస్కారం ధర్మం ఆధ్యాత్మిక మగాన్ని చూపిస్తుందని తెలియజేశారు మహర్షి వేద వ్యాసుడు ఈ రోజున అవతరించారని విశ్వాసం ఆయన వేదాలను నాలుగు భాగాలుగా విభజించి మహాభారతం, 18 పురాణాలు బ్రహ్మ సూత్రాలు వంటి మహా గ్రంథాలను రచించి ప్రపంచానికి అమూల్యమైన జ్ఞానాన్ని అందించారని తెలిపారు. అందువల్ల ఈరోజును గురు పౌర్ణమి వ్యాస పౌర్ణమి గా పిలువ బడతాయని అన్నారు. శిరిడి సాయిబాబ తన జీవితమంతా గురు సేవ చేసిన సాంప్రదాయాన్ని తన శిష్యులకు కూడా పాటించాలని షిరిడీలో బాబ తన భక్తులకు బోధించినట్లు వారు వివరించారు. గురువు పూజించడానికి వ్యాసుని జయంతి అయినా వ్యాస పూర్ణమ ను మించిన రోజు లేదని బాబా భావించే వారిని ఆరోజునే గురుపూర్ణిమి గా నిర్ణయించారని వారు భక్తులకు బోధించారు. కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా సమితి సభ్యులు ధరూర్ శ్రీనివాసులు, హనుమంతు రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, ఎల్లయ్య, శ్రీధర్ గుప్తా, బాలరాజు, వెంకట్రామిరెడ్డి, విజయ్, శ్రీనాథ్, కిషోర్, నాగరాజ్, బసాల వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్, ఫోటో అంజి, రమేష్ ఆచారీ, శివ, విష్ణు, నవీన్, ప్రేమ్, మణిసాయి తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ , జూలై 29 ;** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యాలతో ఉండాలని సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గురువుల మార్గదర్శకత్వం సమాజ అభ్యున్నతికి, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యుడు మల్లయ్య, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, గండి సన్నీ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, తిలక్ రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్‌హెచ్‌ఓ వెంకటేష్




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ గురువారం రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవల అందింపు, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై నూతన ఎస్‌హెచ్‌ఓ వెంకటేష్‌కు ఏసీపీ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని సూచించినట్లు వివరించారు.

# క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో కమిషనర్ ప్రజాప్రతినిధుల మధ్య వివాదం

### ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వలేదని బీఆర్ఎస్ నిరసన

### విధి నిర్వహణకు ఆటంకం కలిగించారని కమిషనర్ ఫిర్యాదు.. ఇద్దరు నేతలపై కేసు

### మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా.. కమిషనర్ బదిలీకి డిమాండ్







**రామకృష్ణాపూర్, జూలై 29 (క్రైమ్ మిర్రర్):** క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్, బీఆర్ఎస్ నాయకుల మధ్య నెలకొన్న వివాదం బుధవారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వార్డు పర్యటన సందర్భంగా ప్రారంభమైన వాగ్వాదం పరస్పర పోలీసు ఫిర్యాదులు, కేసుల నమోదు, మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా వరకు వెళ్లింది. భారీ వర్షాల నేపథ్యంలో 1 వ వార్డులో శిథిలావస్థకు చేరిన ఇంటిని పరిశీలించేందుకు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ సిబ్బందితో కలిసి వెళ్లారు. అయితే, స్థానిక చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్‌కు ముందస్తు సమాచారం ఇవ్వకుండా పర్యటించారని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కమిషనర్‌కు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కమిషనర్ మురళీకృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో, అత్యవసర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తుండగా చైర్‌పర్సన్ భర్త డాక్టర్ రాజా రమేష్ ఫోన్‌లో అసభ్య పదజాలంతో బెదిరించారని, అనంతరం ఘటనాస్థలికి వచ్చి తనను నెట్టివేసి విధి నిర్వహణకు ఆటంకం కలిగించారని ఆరోపించారు. ఈ ఫిర్యాదు మేరకు డాక్టర్ రాజా రమేష్, కౌన్సిలర్ రామిడి కుమార్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు, ఈ ఘటనను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యారాణి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కమిషనర్ ప్రజాప్రతినిధులను అగౌరవపరిచారని, ముందస్తు సమాచారం లేకుండా వార్డుల్లో పర్యటించడం ప్రోటోకాల్‌కు విరుద్ధమని ఆరోపించారు. కౌన్సిల్ ఆమోదించిన అభివృద్ధి పనులను అమలు చేయడంలో కమిషనర్ సహకరిం చడం లేదని కూడా వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులతో కమిషనర్ దురుసుగా వ్యవహరిస్తున్నారని, దళిత మహిళా చైర్‌పర్సన్‌ను అవమానించారని ఆరోపించారు. ఘటనపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి కమిషనర్‌ను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

## వ్యవసాయ వర్సిటీ లో డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు ఆగష్టు 13 వ తేదీ వరకూ పొడిగింపు

### అదనం గా మరో 360 బి.ఎస్సీ(అగ్రికల్చర్ ) సీట్లు

### ఉప కులపతి అల్దాస్ జానయ్య



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** 2026-27 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం అందిస్తున్న బీ ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్, ఇతర కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే గడువు ని ఆగష్టు 13 వ తేదీ వరకూ పొడిగించినట్లు ఉప కులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. తెలంగాణా ఎప్ సెట్-2026 లో అర్హత సాధించిన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది మరో 360 బీ ఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు. గత ఏడాది కొత్త గా ప్రారంభించిన కొడంగల్, హుజూర్ నగర్, డిచ్ పల్లి కళాశాలల్లో ఈ ఏడాది నుంచి ఒక్కో కళాశాల లో అదనం గా 120 సీట్లు భర్తీ చేయనున్నట్లు అల్దాస్ జానయ్య వివరించారు. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం విశ్వ విద్యాలయం వెబ్ సైట్ https://pjtau.edu.in/ ని సందర్శించ వలసింది గా ఆయన సూచించారు.

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం- కొత్త కోర్సులు- అపార ఉద్యోగ అవకాశాలు..**

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అంది పుచ్చుకుంటూ విశ్వ విద్యాలయం ముందుకు వెళ్తోందని అల్దాస్ జానయ్య తెలిపారు. తాను ఉప కులపతి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అమలు చేస్తున్న అనేక సంస్కరణల వల్ల విశ్వ విద్యాలయం 37 వ ర్యాంకు నుండి మెరుగు పడి 19 వ ర్యాంక్ లో నిలిచిందని జానయ్య తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ అగ్రికల్చర్ తదితర అధునాతన పరిజ్ఞానాలలో కొత్త కోర్సులు ప్రవేశ పెడుతున్నామని ఆయన తెలిపారు . మారుతున్న అవసరాలకి అనుగుణం గా కోర్సుల సిలబస్ లో కూడా ఎప్పటికప్పుడు మార్పులు , చేర్పులు తీసుకుని వస్తున్నామని వివరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అయిన కృత్రిమ మేధస్సు పై నూతన కోర్సులు కూడా ప్రవేశపెట్టి విద్యార్థులకు సాంకేతికతతో కూడిన విద్యాభోదన అందించడం వల్ల అగ్రి కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉపాధి అవకాశాలు గణనీయం గా పెరుగుతున్నాయని అల్దాస్ జానయ్య వివరించారు.

## వినాయక ఉత్సవాల ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ సమావేశం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రానున్న వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ సమావేశం రాజేంద్రనగర్‌లో అసెంబ్లీ కన్వీనర్ వై. శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సమితి కార్యదర్శి కే. మహేందర్ హాజరై సెప్టెంబర్ 14న వినాయక చవితి నుంచి సెప్టెంబర్ 25న అనంత చతుర్దశి వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. గణేష్ మండపాల వద్ద ఎదురవుతున్న సమస్యలు, భక్తులకు అవసరమైన సౌకర్యాలు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్, భద్రత తదితర అంశాలపై జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశంలో వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించారు. ఉత్సవాలు ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పొన్నమోని మల్లేష్ యాదవ్, జోగి రవి, జి. బాబురావు, పి. రవీందర్, బొమ్మరాజు నరసింహ, బండారి బాలకృష్ణ, ఈ. వేణుగోపాల్, డి. యాదగిరి, పవన్ సాయి, పెంటయ్య, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొని తమ సలహాలు, సూచనలు వెల్లడించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గణేష్ మండపాల నిర్వాహకులు, భజన మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై అధికారులతో సమన్వయ సమావేశాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## పౌర్ణమి సందర్భంగా బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** పౌర్ణమి సందర్భంగా ఆల్విన్ కాలనీ నిర్వహించిన శ్రీ సాయిబాబా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నార్సింగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ లక్ష్మీశ్రీ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పలువురు కళాకారులు, భక్తులు కూడా పాల్గొని బాబా ఆశీస్సులు పొందారు. ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలు భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించగా, పాల్గొన్న వారందరూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపరచగా, ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. అనంతరం ఆయనను పోలీసులు భద్రత మధ్య చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు. విచారణ సందర్భంగా ఉదయ్ కృష్ణారెడ్డి తరఫు న్యాయవాది పలు వాదనలు వినిపించారు. ఈ వ్యవహారం పరస్పర అంగీకారంతో (కాన్సెన్సువల్) జరిగిందని, కేసుకు సంబంధించిన అన్ని కీలక ఆధారాలను పోలీసులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఘటన జరిగిన ప్రదేశం మొత్తం నేషనల్ పోలీస్ అకాడమీ పరిధిలోనే ఉందని, అక్కడి ఐపీఎస్ అధికారులు ఈ కేసులో సాక్షులుగా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే, నిందితుడికి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని, సరెండర్ అయ్యేందుకు వస్తున్న సమయంలోనే అదుపులోకి తీసుకున్నారని వాదించారు. బాధితురాలు కూడా ట్రైనీ ఐపీఎస్ అధికారి కావడంతో అన్ని విషయాలు తెలిసే ఉన్నప్పటికీ, వ్యక్తిగత పరిస్థితుల నేపథ్యంలో ఫిర్యాదు చేసిందని పేర్కొన్నారు. మరోవైపు, ట్రైనింగ్ పూర్తై త్వరలోనే పోస్టింగ్ రానున్న నేపథ్యంలో ఈ అరెస్ట్ వల్ల ఉదయ్ కృష్ణారెడ్డి భవిష్యత్ సేవా జీవితంపై ప్రతికూల ప్రభావం పడుతుందని న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఎన్‌పీఏ అధికారులు కూడా అంతర్గత విచారణ చేపట్టి ఆగస్టు 5న వివరణ ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. పోలీసులు ఫోన్‌తో పాటు అవసరమైన ఆధారాలను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నందున, మరింత కస్టడీ అవసరం లేదని, రిమాండ్‌ను తిరస్కరించాలని కోరారు. ఇరు పక్షాల వాదనలు పరిశీలించిన ఉప్పర్‌పల్లి న్యాయస్థానం ఉదయ్ కృష్ణారెడ్డికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో ఆయనను పోలీసులు చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు.

## ఖమ్మం ఆటోమొబైల్ మార్కెట్ లోకి టాటా సియారా ఈవి

### టాటా సియారా ఈవి కస్టమర్ల ఆదరణ పొందుతుంది

### వివిసి గ్రూప్ చైర్మన్ అండ్ ఎండీ వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఖమ్మం లో టాటా మోటార్స్ వారు తమ సక్సెస్ మోడల్ అయిన టాటా సియారా నుండి కొత్తగా టాటా సియారా ఎలక్ట్రిక్ కార్ ను తమ అధీకృత డీలర్ అయిన వెంకటరమణ మోటార్స్ ద్వారా ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య చేతులమీదుగా విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భం గా ముఖ్య అతిధి ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ప్రతిఒక్కరు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని కోరారు. మన ఖమ్మం ప్రజలు టాక్స్ లు సకాలం లో కట్టి ఖమ్మం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ ఈవీ వాహనాలు వాడటం వల్ల పొల్యూషన్స్ కూడా చాల వరకు నగరం లో తగ్గుతున్నది అని అన్నారు. వివిసి గ్రూప్ చైర్మన్ అండ్ ఎండీ వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి మాకు టైం కేటాయించి వచ్చిన ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య కి ధన్యవాదములు చెబుతూ ఈ టాటా సియారా ప్యాసింజర్ వేరియంట్ లలో మార్కెట్ లో సేల్స్ పరంగా ఒక ట్రెండ్ సృష్టిచినది అని అన్నారు. అలాగే ఈ టాటా సియారా ఈవి కూడా కస్టమర్ల ఆదరణ పొందుతుంది అని నమ్ముతున్నాము అని అన్నారు . ఈ టాటా సియారా ఈవి 63 కేడబ్ల్యూహెచ్ అండ్ 75 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ సామర్థ్యం తో ఒకసారి ఛార్జ్ చేస్తే సుమారు 665 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది అని అన్నారు, ఒకసారి 120 కేడబ్ల్యూహెచ్ ఛార్జింగ్ ఛార్జ్ చేస్తే 20 నిమిషాలలో 80 % వరకు ఛార్జ్ అవుతుందిని అన్నారు. ముఖ్యం గా బ్యాటరీ పై మొదటి కస్టమర్ కు 15 సంవత్సరాల వారంటీ లభ్యమవుతుంది అని అన్నారు. బూట్ స్పేస్ 622 కెపాసిటితో ట్రిపుల్ స్క్రీన్ డాష్ బోర్డు 12 .30 అంగుళాల వెడల్పు కలిగిన సెంటర్ మరియు ప్యాసింజెర్ డాష్ బోర్డు కలిగి డాల్ బీ ఆటోమోస్ 12 జే బి ఎల్ స్పీకర్ లు కలిగి సెఫ్టీ పరంగా 06 ఎయిర్ బాగ్స్ తో 540 డిగ్రీ అండర్ ఫ్లోర్ కెమరాతో క్వెడ్ అనగా క్వాడ్ వీల్ డ్రైవ్ టెక్నాలజీ తో లభిస్తుంది అని అన్నారు. ఈ టాటా సియారా ఈవి 18 .79 లక్షల నుండి ప్రారంభమై 05 వేరియంట్ లలో లభ్యమవుతుంది అని అన్నారు. ఈ సందర్భముగా మా వెంకటరమణ మోటార్స్ టాటా కస్టమర్ ల కొరకు క్విక్ సర్వీస్ కూడా మా అన్ని సర్వీస్ సెంటర్ లలో లభ్యమవుతుంది అని ప్రీమియం కస్టమర్ ల కొరకు సెపరేట్ బే లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. ఈ అవకాశాన్ని మా వెంకటరమణ కస్టమర్లు సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమములో సంస్థ డైరెక్టర్స్ విశాల్ మరియు సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్‌పై అన్ని రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ మున్సిపల్ కార్యాలయం కిస్మత్‌పూర్‌లో లక్ష్మీగూడ, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, గగన్‌పహాడ్, శాస్త్రిపురం, బుద్వేలు డివిజన్లకు చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ హాజరై ఎస్ఐఆర్ పురోగతిని వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని 86 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,07,441 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో ఇప్పటివరకు 53,264 మంది ఓటర్ల వివరాలు డిజిటైజేషన్ పూర్తయ్యాయని, ఇంకా 47,714 మంది ఓటర్ల డిజిటైజేషన్ జరగాల్సి ఉందని వెల్లడించారు. ఈ వివరాలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిచేసి వీలైనంత త్వరగా సంబంధిత బీఎల్ఓలకు అందజేసేలా ప్రజలను చైతన్యపరచాలని రాజకీయ పార్టీల నాయకులను అధికారులు కోరారు. అలాగే పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా సమర్పించని ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, సరికొండ దుర్గేష్, నాగేష్, విజయ్, రవీందర్, వీర్లపల్లి నవీన్ కుమార్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి: సీఈఓ సుదర్శన్ రెడ్డి

డిజిటలైజేషన్ వేగవంతం చేయాలని సీఈఓ ఆదేశాలు
బీఎల్‌వో నమోదు వివరాలపై ర్యాండమ్ వెరిఫికేషన్ తప్పనిసరి
లోపాలు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు
పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ గడువులో పూర్తి చేయాలి
రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి
సంగారెడ్డి జిల్లాలో 76.90% డిజిటలైజేషన్ పూర్తి
పటాన్‌చెరులో 62.78% డిజిటలైజేషన్ నమోదు
గడువులోగా ఎస్ఐఆర్ పూర్తి చేసేందుకు చర్యలు





సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29: ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమీక్ష నిర్వహించారు. బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాలను ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్‌గా క్రాస్ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని, నిర్లక్ష్యం తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను కూడా గడువులోగా పూర్తి చేయాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 76.90 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తైందని తెలిపారు. నారాయణఖేడ్ 87.66%, ఆందోల్ 86.23%, జహీరాబాద్ 80.36%, సంగారెడ్డి 77.47%, పటాన్‌చెరు 62.78% డిజిటలైజేషన్ పూర్తయిందని వెల్లడించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఈ దేశంలోని యువత, విద్యార్థులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దమనకాండను ప్రతిఘటించండి

## యువజన కాంగ్రెస్ శ్రేణులకు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పిలుపు





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు, 20 మండలాల్లో గ్రామస్థాయి నుంచి యువజన కాంగ్రెస్ కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్ఠం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఇప్పటివరకు ముందుండి పోరాడారని, ఇదే పోరాట స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు. దేశంలోని యువత, విద్యార్థుల గొంతును అణిచివేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత లేవనెత్తుతున్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని కోరారు. అదేవిధంగా, విద్యార్థి-యువజన ఉద్యమాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణలోకి తీసుకుని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని వేజండ్ల సాయికుమార్ హెచ్చరించారు. యువత సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమం లో స్టేట్ సెక్రటరీ జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ లు ఖలీల్, బాల గంగాధర్, కోటేష్, ఆదర్శ్ మరియు జిల్లా జనరల్ సెక్రటరీ లు కుక్కల మహేష్, బెల్లంకొండ శరత్ ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ శ్రావణ్, జిల్లా యువజనకాంగ్రెస్ నాయకులు బోడేపూడి రాజా, కొండూరి హృదయ్ కిరణ్ మరియు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ లు అంబటి ఈశ్వర్, నితీష్ కుమార్ సన్నీ, ఖైసర్, ఫారుక్, జంగం రాజేష్ మరియు మండల అధ్యక్షులు జనప్రియ కుమార్, రామకృష్ణ, అలకుంట నరసింహారావు, రాకేష్, సతీష్, నిమ్మల నాగేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా కో-కో కోర్డినేటర్ పవన్ కుమార్ రాజు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి తరుణ్, దినేష్, మల్లెలి గాంధీ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బీరంగూడలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

ఘనంగా భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ
ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాట సుధాశ్రీనివాస్ గౌడ్, శశిధర్ రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29: గురుపౌర్ణమి సందర్భంగా అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లోని సాయి కాలనీ, ఎన్ఆర్ఐ కాలనీ, గోశాలలో ఉన్న సాయిబాబా ఆలయాల్లో బుధవారం భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ మరియు అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొని సాయిబాబాకు అభిషేకం, ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలందరికీ సాయిబాబా ఆశీస్సులు లభించాలని ప్రార్థించారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, డైరెక్టర్లు రమేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, కుమ్మరి మహేష్, చంద్రశేఖర్, జన్మల శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్, బిక్షపతి, కృష్ణ, రామచంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మనోహర్, మస్తాన్ నాయుడు, రాము, మల్లారావు, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో ప్రతి ఓటరూ తప్పనిసరిగా సహకరించాలి

## మేడ్చల్ జిల్లా ప్రభారీ, రాష్ట్ర యువమోర్చ మాజీ అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర బీజేపీ చేపట్టిన ఎస్ఐఆర్ 24 గంటల ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా అత్తాపూర్, హైదర్‌గూడ డివిజన్లలో మేడ్చల్ జిల్లా ప్రభారీ, రాష్ట్ర యువమోర్చ మాజీ అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లను పరిశీలించి సుమారు 40 బూత్‌లను సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఫారాలు అందని వారు తమ ఓటర్ ఐడీ లేదా ఆధార్ కార్డుతో హెల్ప్‌డెస్క్‌ను సంప్రదిస్తే, సంబంధిత బీఎల్ఓ వివరాలను బీజేపీ కార్యకర్తలు యాప్ ద్వారా తెలియజేస్తారని చెప్పారు. చివరి రోజు వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా ఫారాలను సమర్పించాలని, ఫారం సమర్పించిన వారికి మాత్రమే ఆగస్టు 10 తర్వాత మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకునే అవకాశం ఉంటుందని, లేకపోతే ఓటు తొలగింపుకు అవకాశం ఉండొచ్చని ఆయన వివరించారు. ఓటర్ల సందేహాలను హెల్ప్‌డెస్క్‌ల ద్వారా నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. పర్యటనలో భాగంగా సేవెళ్ల మహేందర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రంగారెడ్డి జిల్లా ఆఫీస్ సెక్రటరీ సాబాద విజయ్ కుమార్, పార్టీ క్రియాశీల సభ్యురాలు సాబాద స్వప్న నివాసంలో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోంద్ర కొమురయ్య, డివిజన్ అధ్యక్షుడు సులిగె వెంకటేష్ తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జూలై 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుడి గుట్ట సాయిబాబా దేవాలయం గురు పౌర్ణమి కార్యక్రమం శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో సాయిబాబా దేవాలయ ధర్మకర్తలు భాగ్యం జంగయ్య- రమాదేవి లతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శీను,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్ యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, మారగొని శంకర్ గౌడ్, బానోతు కిరణ్ నాయక్, వడ్డేపల్లి శివప్రసాద్, కొండ రవి గౌడ్,బానోతు గణేష్ నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# హైదర్‌షాకోట్‌లో సెకండరీ గ్రేడ్ టీచర్ల శిక్షణ ముగింపు కార్యక్రమం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** సెకండరీ గ్రేడ్ టీచర్లకు నిర్వహించిన మూడు రోజుల రెండో విడత ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం హైదర్‌షాకోట్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ వెంకటేశం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సమాజంలో బాధ్యతాయుతంగా జీవించే విలువలను కూడా బోధించాలని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేసి, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థి వివరాలు యూడైస్ ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థుల మార్కులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, తల్లిదండ్రుల సమావేశాల ద్వారా వారి పిల్లల విద్యా ప్రగతిని తెలియజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కవిత, సునీల్ కుమార్, ఆర్‌పీలుగా సేవలందించిన కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్, శ్రీనివాస్, ఎంఐఎస్ రాఘవేందర్, సీఆర్‌పీ సుదర్శన్తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ



గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అండగా నిలుస్తూ తమవంతు సామాజిక బాధ్యతగా స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ లను పంపిణీ చేయడం అభినందనీయమని రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం శివరాంపల్లి దళిత బస్తీ వీకర్ సెక్షన్ కాలనీలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు హైదరాబాద్ మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది విద్యార్థులకు శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సాయం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో, వారికి తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు హైదరాబాద్ మార్వాడి యువ మంచ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను నాయక్,నర్సింహా చారి, కిరణ్, మార్వాడి యువ మంచ్ ప్రతినిధులు మహేందర్, ఇందిరా, గౌతం, దినేష్ మహేష్ నాయకులు మాదూరి ప్రభాకర్ రెడ్డి, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా గగన్‌పహాడ్ షిరిడీ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గురు పౌర్ణమి సందర్భంగా గగన్‌పహాడ్ నేషనల్ హైవేపై ఉన్న షిరిడీ సాయి మందిరంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దత్త సాయిబాబాకు పంచామృతాభిషేకం, హోమం, మహామంగళహారతి ఘనంగా నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ్, టి. శ్రీరాములు, సత్తిరెడ్డి, హనుమాన్ జీ, టి. శ్రీశైలం, అమిత్ కుమార్, నాగరాజు, శ్యాంసుందర్, రాజు, పాండు, విష్ణు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తిమయ వాతావరణంలో కొనసాగగా, ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# కాన్‌రాయ్ స్కూల్ విద్యార్థుల క్రమశిక్షణపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రశంసలు

## ఖమ్మంలో విద్యా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న గవర్నర్ మనోజ్ సిన్హా





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధి వెలుగుమట్లలో ఉన్న కాన్‌రాయ్ స్కూల్‌ను జమ్మూ ట కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం సందర్శించారు. గవర్నర్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేరళ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బ్యాండ్ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏకశిల గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్ఎం పోడ్‌కాస్ట్ స్టూడియోను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఇన్వెస్టిచర్ సెరిమనీ (విద్యార్థి నాయకత్వ బాధ్యతల ప్రదానోత్సవం)లో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు నాగబత్తిన భాస్కర్, పెసర ప్రభాకర్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ, ప్రతి శనివారం నిర్వహిస్తున్న "నో బ్యాగ్ డే" కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ తనను ఎంతో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తన నాయనమ్మ నామ వరమ్మ పేరు మీద, లాభాపేక్ష లేకుండా చిన్న వయస్సులోనే విద్యాసంస్థను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో శిఖరాలను అధిరోహించాలని, చదువు ప్రాముఖ్యతను గుర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం స్కూల్ ఆవరణలో వేప మొక్కను నాటారు. తదుపరి ఎన్ఎస్‌పీ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయానికి చేరుకుని శివుని అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు ముత్తయ్య--వరమ్మల స్మృతి వనాన్ని సందర్శించి వారి విగ్రహాలకు నివాళులర్పించారు. వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా నామ ముత్తయ్య--వరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి వారు అందించిన సేవల గురించి నామ సోదరుడు సీతయ్య గవర్నర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ మధు, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, నామ శ్రేయోభిలాషులు, డాక్టర్లు, లాయర్లు, ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి దృష్టికి దూదేకుల సమస్యలు జేఏసీ చైర్మన్ బడే సాహెబ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర నూర్ బాషా దూదేకుల బీసీ ముస్లిం జేఏసీ తరపున తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని రాష్ట్ర చైర్మన్ షేక్ బడే సాహెబ్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా వారు ఖమ్మం జిల్లాకు షేక్ బడే సాహెబ్ కి చైర్మన్ వచ్చినందుకు అభినందించారు. ఈ సందర్భంగా దూదేకుల ముఖ్యమైన సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి ఆగస్టు మొదటి వారంలో హైదరాబాద్ రమ్మని వారి అపాయింట్మెంట్ ఇచ్చారు. ముఖ్యంగా దూదేకుల కార్పొరేషన్ దూదేకుల ఆత్మగౌరవ భవనం తదితర అంశాలపై వారితో చర్చించేందుకు ఆగస్టు మొదటి వారంలో హైదరాబాదులో అపాయింట్మెంట్ ఇవ్వడం జరిగింది హైదరాబాద్ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి జేఏసీ నాయకులను తీసుకొని వెళ్లాలని నిర్ణయించుకున్నాము. ఈ కార్యక్రమంలో జేఏసీ అడ్వైజర్ షేక్ పుల్లా సాహెబ్ జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ ఇమామ్ బాయ్ రాష్ట్ర జేఏసీ జాయింట్ సెక్రెటరీ షేక్ నాగ సైదులు రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ అన్వర్ పాషా జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మణికొండ నేత ఎల్లస్వామి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండలో బీఆర్ఎస్‌కు చెందిన నాయకుడు ఎల్లస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎల్లస్వామికి పార్టీలోకి స్వాగతం పలుకుతూ, ఆయన చేరికతో మణికొండ ప్రాంతంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు ఎల్లస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ అధ్యక్షులు శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, శివగంగ, గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని నూతనంగా పార్టీలో చేరిన ఎల్లస్వామిని అభినందించారు.

## 12 వ వార్డులో రూ. 5.8 లక్షలతో భూగర్భ మురుగు నీటి కాలువ పనులకు శ్రీకారం

### మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మున్సిపాలిటీలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదన్న సహకారంతో మంజూరైన రూ. 5.8 లక్షల నిధులతో 12వ వార్డులో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ దండు రాజేశ్వర్తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా వార్డుల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మాణంతో స్థానికులకు ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు దండు రాజేశ్వర్, అశోక్, ప్రశాంత్, గిరిజా శేఖర్, నాయకులు పార్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్లను చైతన్యం చేయడంలో రాజకీయ పార్టీల నాయకులు చొరవ తీసుకోవాలి

### ఓటరు నమోదు కార్యక్రమాన్ని 100 శాతం చేపట్టడానికి సహకరించాలి

### సర్ పై రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి




గండిపేట(క్రైమ్ మిర్రర్): ఓటరు జాబితాలో పేర్ల నమోదుకు ఇంకా ఐదు రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ పార్టీల నాయకులు జోక్యం చేసుకొని 100% ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకునేలా చైతన్యం తీసుకురావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈ ఆర్ ఓ), జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం కిస్మత్ పూర్ లోని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం నాటికి రాజేంద్రనగర్ నియోజకవర్గం లో 57.2% ఓటర్ల పేర్లు డిజిటలైజ్డ్ చేయడం జరిగిందన్నారు. 3. 62 లక్షల కు పైగా ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వడం జరిగిందన్నారు. చాలామంది ఓటర్లు నేటికీ తమ ఓటు గ్రామాలలో ఉంచుకోవాలా...? లేదా ఇక్కడ ఉండేలా చూసుకోవాలా అనే సందిగ్ధం లో ఉన్నారన్నారు. వాళ్ళందరికీ అవగాహన కల్పించి ఏదో ఒకచోట హోటర్ గా నమోదు అయ్యేలా చైతన్యం చేయాలన్నారు.

**9 పోలింగ్ స్టేషన్ ల ప్రాంతాల మార్పు...**

హైదర్షా కోట్, బుద్వేల్, గంధం గూడ ప్రాంతాలలో ఎం పీ పీ స్కూల్ లలో ఉన్న పోలింగ్ బూత్ లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లకు మార్చడం జరిగిందన్నారు. శంషాబాద్ లో రోడ్డుకు ఎడమ వైపు ఉన్న వారు రోడ్డు దాటి కుడి వైపు వెళ్ళి ఓటు వేయాల్సి ఉండేదని, ప్రస్తుతం అలా కాకుండా ఎడమ వైపు ననే ఓటు వేసేలా పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

**36 పోలింగ్ బూత్ లను ఇతర పోలింగ్ బూత్ లలో మెర్జింగ్...**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో 547 పోలింగ్ బూత్ లు ఉండగా వాటిలోని 36 పోలింగ్ కేంద్రాలను తగ్గించి పక్కనే ఉన్న మిగతా పోలింగ్ స్టేషన్ లలోకి మార్చడం జరిగిందన్నారు. అంటే ఇక మీదట నియోజకవర్గం లో 511 పోలింగ్ స్టేషన్ లే ఉంటాయన్నారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ ఎమ్మార్వో రాములు, గండిపేట్ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## గురు పౌర్ణమి సందర్భంగా హైదర్‌గూడ జనప్రియ అపార్ట్‌మెంట్‌లో సాయిబాబాకు ఘనాభిషేకం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదర్‌గూడలోని జనప్రియ అపార్ట్‌మెంట్ సాయిబాబా ఆలయం లో గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అభిషేక, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే అభిషేక కార్యక్రమాలు ప్రారంభమవగా, సుమారు 200 మందికి పైగా భక్తులు సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు. గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి, సేవా భావాలను ప్రతిబింబిస్తూ విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.




## హత్య కేసును ఛేదించిన వనపర్తి జిల్లా పోలీసులు

### జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు

### కుటుంబ విభేదాలు, అక్రమ సంబంధమే హత్యకు కారణమని దర్యాప్తులో వెల్లడి

### ఇద్దరు నిందితుల అరెస్టు.. వనపర్తి డీఎస్పీ జి గిరిబాబు

**వనపర్తి జులై -29 క్రైమ్ మిర్రర్:** గోపాల్పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీ తాండ గ్రామంలో జరిగిన మూడావత్ మేఘ్యా నాయక్ హత్య కేసును జిల్లా పోలీసులు అత్యంత వేగవంతంగా, శాస్త్రీయంగా దర్యాప్తు చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు వనపర్తి డీఎస్పీ జి. గిరిబాబు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, లక్ష్మీ తాండ గ్రామానికి చెందిన మూడావత్ కిషన్ తన తండ్రి మూడావత్ మేఘ్యా నాయక్ తన నివాసంలో హత్యకు గురైనట్లు ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు మేరకు గోపాల్పేట పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం.108/2026, సెక్షన్లు 103, 238 రెడ్ విత్ 49 దీఙా కింద కేసు నమోదు చేశారు. వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,గారి పర్యవేక్షణలో, డీఎస్పీ జి. గిరిబాబు గారి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి నేరస్థల పరిశీలన, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలు మరియు ఇతర దర్యాప్తు అంశాలపై సమగ్ర విచారణ చేపట్టారు. దర్యాప్తులో ఞా-1 కుర్వ శ్రీశైలం మరియు ఞా-2 మూడావత్ మమత ఈ హత్యకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో, విశ్వసనీయ సమాచారంపై 29-07-2026న హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, నేరానికి సంబంధించిన కీలక విషయాలను అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు. వారి స్వచ్ఛంద సమాచారంతో నేరానికి ఉపయోగించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకుని కేసులో జప్తు చేశారు. దర్యాప్తులో మృతుడి కుటుంబంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న కుటుంబ విభేదాలు, గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన పంచాయతీలు, అలాగే నిందితుల మధ్య ఉన్న అక్రమ సంబంధమే ఈ హత్యకు ప్రధాన కారణమని వెల్లడైందని డీఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో ఞా-2 మూడావత్ మమత ప్రేరేపణతో ఞా-1 కుర్వ శ్రీశైలం హైదరాబాద్ నుంచి లక్ష్మీ తాండకు వచ్చి, మృతుడు మూడావత్ మేఘ్యా నాయక్‌ను అతని నివాసంలో పదునైన ఆయుధంతో హత్య చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఈ కేసులో శాస్త్రీయ, సాంకేతిక, మౌఖిక మరియు డాక్యుమెంటరీ ఆధారాలను సేకరించి నిందితులపై పటిష్టమైన సాక్ష్యాధారాలు సమకూర్చినట్లు తెలిపారు. అనంతరం ఇద్దరు నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు వెల్లడించారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్. రత్నం, సబ్-ఇన్‌స్పెక్టర్ శేషిధర్తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, అభినందించి, వారి సేవలను గుర్తిస్తూ రివార్డులు ప్రకటించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ సుగంధ రత్నం, గోపాల్ పేట్ ఎస్సై, శశిధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ఆగస్టు 10న పటాన్‌చెరులో బోనాల పండుగ





## ఏర్పాట్లపై పుర ప్రముఖులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమీక్ష

### బోనాల ఏర్పాట్లపై పుర ప్రముఖులతో సమావేశం

### అన్ని దేవాలయాల వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లు: ఎమ్మెల్యే

### భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని పిలుపు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29: ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించే బోనాల పండుగను ఈ ఏడాది ఆగస్టు 10వ తేదీ సోమవారం నాడు పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించాలని పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై బుధవారం పటాన్‌చెరులోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పుర ప్రముఖుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బోనాల పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపడతామని తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మ బస్తీలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్





కుత్బుల్లాపూర్, జూలై 29 (క్రైమ్ మిర్రర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తిలో 30 లక్షలు రూపాయలు చేపట్టిన అభివృద్ధి పనులు వాటర్ పైప్ లైన్, భూగర్భ డ్రైనేజీ పనులను బుధవారం స్థానిక నాయకుల తో కలసి మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి డివిజన్ లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేశానని పేర్కొన్నారు. తన పదవీకాలం ముగిసినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, డి ఈ. సంధ్య, ఏ ఈ. లు అభిరామ్, ఆశ, మాజీ డివిజన్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,మహేందర్, వినయ్, హనుమంతు, బ్రహ్మానంద చారి, ముంతాజ్, యాదగిరి, మనోజ్, ఖలీల్, అంజన్ యాదవ్, గోరేమియా, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దత్తాత్రేయ కాలనీలో గురుపౌర్ణమి వేడుకలు

కూకట్ పల్లి, జూలై 29 (క్రైమ్ మిర్రర్): ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధి దత్తాత్రేయ కాలనీలోని శ్రీషిరిడీ సాయిబాబా దేవస్థానంలో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండి భక్తులు క్యూ లైన్ లో నిలబడి స్వామివారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పంతులు శ్రీధర్ వేద వేదమంత్రచరణలు చదువుతూ స్వామి వారి ఆశీర్వాదాలు అందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా టెంపుల్ నిర్వాహకులు అని ఏర్పాట్లు చేశారు. ఉ॥ గం.05-15ని.లకు కాకడ హారతి, 06-00 గం.లకు శ్రీషిరిడి సాయిబాబా కు పంచామృత, రసపంచామృత, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమం, ఉ॥ గం. 08-30 ని.లకు మహా అలంకరణ ధూప దీప మహా నైవేద్యం, ఉ॥ గం.09-00 లకు మహా మంగళ హారతి, అనంతరము భక్తులకు దర్శనం ఆశీర్వాదం, తీర్థప్రసాద అందించారు. మ॥ గం.12-00 లకు మధ్యాహ్న హారతి అనంతరం 12-30 ని॥లకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ కాలనీ అధ్యక్షుడు నాగభూషణం, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ, నెక్నాపూర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష..

### ఓటరు నమోదు వేగవంతం చేయాలని తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపు



గండిపేట(క్రైమ్ మిర్రర్): మణికొండ, నెక్నాపూర్ డివిజన్లలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి బీఎల్ఏలతో సమావేశమై ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ప్రతి బూత్‌లో అధిక శాతం ఓటరు నమోదు జరిగేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని బీఎల్‌వోలను కలిసి ఓటరు నమోదు పురోగతిని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌వోలు చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం మణికొండ బీజేపీ కార్యాలయంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశమై ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి అర్హుడిని ఓటరు నమోదులో భాగస్వామిని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు బి. రవికాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. అంజన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జి. వినోద్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు చిలుకూరి బీరప్ప, మాజీ కౌన్సిలర్ వందన నాగేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు సీహెచ్ ఇందిరాతో పాటు పలువురు బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



కూకట్ పల్లి, జూలై 29 (క్రైమ్ మిర్రర్):: కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాలాజీ నగర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సాయినాథుడికి విశేష అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శ్రీ షిరిడి సాయిబాబా దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తుల సాయినామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన సమారాధన నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులను అభినందించారు. గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, సేవాభావం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో సాయిభక్తులు పాల్గొన్నారు.



## కిస్మత్‌పూర్ సాయి గణపతి దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట(క్రైమ్ మిర్రర్): గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కిస్మత్‌పూర్ పరిధిలోని సాయిబాబా నగర్ కాలనీలో గల శ్రీ సాయి గణపతి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి తీర్థప్రసాదాలు అందించి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ పవిత్రమైన రోజున ఆయన స్థానిక ప్రజలకు, భక్తులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, విశేష సంఖ్యలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హిమాయత్‌సాగర్ ప్రాంతం ఎం. సంపత్ కనిపించకుండా పోయారు. ఆయన ఆచూకీ కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. అదృశ్యమైన సంపత్ గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అదృశ్యమైన ఎం. సంపత్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించి దర్యాప్తుకు సహకరించాలని అధికారులు కోరారు. ప్రజల సహకారంతో ఆయనను త్వరగా గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.



## గగన్‌పహాడ్ అప్ప చెరువు పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

### మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి







గండిపేట(క్రైమ్ మిర్రర్): గగన్‌పహాడ్‌లోని అప్ప చెరువు పరిరక్షణ కోసం ప్రభుత్వం, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి డిమాండ్ చేశారు. హెచ్‌ఎమ్‌డిఎ లేక్స్ డేటాబేస్‌లో సరస్సు గుర్తింపు సంఖ్య: 2900-చీ-002గా నమోదైన అప్ప చెరువు మొత్తం విస్తీర్ణం సుమారు 40.13 ఎకరాలుగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం 4 ఎకరాల మేర మాత్రమే నీటి విస్తీర్ణం కనిపిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చెరువుకు నీరు వచ్చే, వెళ్లే సహజ ప్రవాహ మార్గాలు మూసివేయబడినట్లు, చెరువు పరిధిలో మట్టి, డిస్మాంటిల్ చేసిన నిర్మాణ సామగ్రితో పూడ్చివేతలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారని తెలిపారు. ఈ అంశాలపై అధికారులు వెంటనే స్థల పరిశీలన నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. అదేవిధంగా చెరువు సమీపంలో నిర్మాణంలో ఉన్న గోడ ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా అనే విషయాన్ని అధికారిక సర్వే ద్వారా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గోడకు ఆనుకుని ఉన్నట్లు చెప్పబడుతున్న సుమారు 6 ఎకరాల శికం/పట్టా భూమి హక్కులు, చెరువు సరిహద్దులతో ఉన్న సంబంధాన్ని రెవెన్యూ రికార్డుల ఆధారంగా సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. చెరువు మధ్యుగా వెళ్లే రైల్వే ట్రాక్ కింద ఉన్న నీటి ప్రవాహ మార్గం పరిస్థితి, అది మూసివేయబడిందా లేదా, దాని వల్ల చెరువుపై ఎలాంటి ప్రభావం పడుతోందో హెచ్‌ఎమ్‌డిఎ, రెవెన్యూ, ఇరిగేషన్, రైల్వే శాఖలు సంయుక్తంగా విచారణ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా అప్ప చెరువుకు సమగ్ర సర్వే నిర్వహించడం, ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ సరిహద్దులను ప్రజలకు వెల్లడించడం, పూడ్చివేతలను అడ్డుకోవడం, నీటి ప్రవాహ మార్గాలను పునరుద్ధరించడం, గత ఆక్రమణలపై విచారణ చేపట్టడం వంటి చర్యలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సూరెడ్డి వినయ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 40.13 ఎకరాల విస్తీర్ణంతో నమోదైన అప్ప చెరువు భవిష్యత్తులో మరింత కుంచించుకుపోకుండా, సహజ జలవనరును పూర్తిస్థాయిలో పరిరక్షించేందుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## వ్యక్తి అదృశ్యం

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ ప్రాంతంలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బి. హరీష్ (35) ఎలక్ట్రిషియన్. బండ్లగూడ జాగీర్‌లోని కాళీమందిర్, గాయత్రి నగర్ ప్రాంతం నుంచి కనిపించకుండా పోయాడు. అదృశ్యమైన హరీష్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ లేదా సమీపంలోని పోలీసు అధికారులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో హరీష్‌ను త్వరగా గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# మినీ ఇండియాగా పిలువబడే పటాన్‌చెరులో ఓటరు నమోదు పెరగాలి





**ఎస్ఐఆర్‌లో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఇతర రాష్ట్రాల ప్రజలకు ఎమ్మెల్యే ప్రత్యేక విజ్ఞప్తి**

**ఎస్ఐఆర్‌కు మరో ఐదు రోజులే గడువు**

**స్థానికంగా ఓటు నమోదు చేసుకోవాలని ఇతర రాష్ట్రాల ప్రజలకు విజ్ఞప్తి**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29: మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఇతర రాష్ట్రాల ప్రజలు స్థానికంగానే ఓటరు నమోదు చేసుకుని నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రాజస్థాన్, గుజరాత్, శ్రీకాకుళం, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రజలు, వివిధ రంగాల వ్యాపారవేత్తలతో ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం 25 సంవత్సరాల తర్వాత ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

పటాన్‌చెరులో స్థిర నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న ఇతర రాష్ట్రాల ప్రజలు తప్పనిసరిగా స్థానికంగానే తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన పటాన్‌చెరులో ప్రతి ఒక్కరినీ సొంత కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేందుకు మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను నమోదు చేసి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్, బాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, దామోదర్ రెడ్డి, తేజ, రాజు, రామ్మోహన్‌తో పాటు వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## గడువులోపే సర్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలి

**మండల నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓటరు జాబితా సవరణ (సర్ )ఇంచార్జ్ రుద్ర సంతోష్ హరి ప్రసాద్**

సంస్థాన్ నారాయణపూరశీ,జూలై 29(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల కేంద్రం లో సర్ పై మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓటరు జాబితా సవరణ (సర్ )ఇంచార్జ్ రుద్ర సంతోష్ ,రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు హరి ప్రసాద్.బీఎల్ఎలతో సమీక్ష నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, డాకు తండా సర్పంచ్ కె .శ్రీను నాయక్ ఆధ్వర్యంలో బూత్ల వారీగా పురోగతిని పరిశీలించారు. ఆగస్టు 4లోగా మునుగోడు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. అనంతరం మునుగోడు సర్ కాంగ్రెస్ పార్టీ ఓటర్ జాబితా సవరణ ఇంచార్జ్ రుద్ర సంతోష్ కుమార్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గం సర్ సవరణ మొదటి స్థానంలో ఉందని అన్నారు ఇదేవిధంగా కష్టపడితే రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గం సర్ సవరణ మొదటి స్థానంలో ఉంటుంది అని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ సూపర్వైజర్ మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్రెడ్డి నర్సింహా, మండల కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ లు,స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దుల మురళి యాదవ్,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్‌లో కూలీ అదృశ్యం



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బుద్వేల్‌లో నిర్మాణంలో ఉన్న హైకోర్టు భవనం వద్ద పనిచేస్తున్న ఓ కూలీ అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం మురళి మహానాడియా (41) కూలీగా పనిచేస్తూ ఇటీవల నుంచి కనిపించకుండా పోయాడు. ఆయన బుద్వేల్‌లోని నూతన హైకోర్టు నిర్మాణ పనుల్లో కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. అదృశ్యమైన మురళి మహానాడియా ఆచూకీ తెలిసిన వారు సమీపంలోని రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ను లేదా స్థానిక పోలీసులను వెంటనే సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఆయన ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో మైత్రి క్లబ్ సేవలు

**నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎండిఆర్ అధినేత మాద్రి పృథ్వీరాజ్**





**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29:** 1982లో స్థాపితమైన మైత్రి క్రికెట్ క్లబ్ నాలుగు దశాబ్దాలకు పైగా విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో విశేష సేవలందిస్తోందని పలువురు కొనియాడారు. క్లబ్ 20వ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగగా, అధ్యక్షుడిగా పి. హనుమంత్ రెడ ఉపాధ్యక్షుడిగా ఎన్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్ గిరి గోస్వామి, సహాయ కార్యదర్శిగా అడ్డు, ప్రచార కార్యదర్శిగా ఎస్. సుమన్ లాల్, కోశాధికారిగా మునవ్వర్ హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, 1982 నుంచి క్లబ్ అభివృద్ధికి సేవలందించిన సీనియర్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో మైత్రి క్రికెట్ క్లబ్ మరిన్ని విజయాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అర్హులైన ప్రతి ఓటరుతో సంప్రదించి వివరాలు నమోదు చేయించాలని బీఎల్ఏలకు సూచన**

**ఇంకా నమోదు కాని ఓటర్లను స్వయంగా కలవాలి**

**ఎస్ఐఆర్‌కు మరో ఐదు రోజులే గడువు**

**ప్రతి ఓటు నియోజకవర్గ అభివృద్ధికి కీలకం**

**బూత్ లెవెల్ ఏజెంట్లకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దిశానిర్దేశం**





పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29: అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తమ వివరాలు నమోదు చేసుకునేలా మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు సూచించారు.బుధవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో భారతీనగర్, రామచంద్రాపురం డివిజన్ల బీఆర్ఎస్ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఆర్ఎస్ బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేస్తున్నప్పటికీ నమోదు శాతం ఆశించిన స్థాయికి చేరలేదన్నారు. ప్రక్రియ ముగియడానికి మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉన్నందున, ఇంకా నమోదు చేయని ఓటర్లను స్వయంగా కలిసి వివరాలు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఓటు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, పృథ్వీరాజ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు

**నిజాంపేట్, జూలై 29 (క్రైమ్ మిర్రర్):** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ సాయి కృష్ణ బృందావనం అపార్ట్‌మెంట్‌లో శ్రీ వ్యాస గురుపూర్ణిమ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. పవిత్ర గురుపూర్ణిమను పురస్కరించుకుని అపార్ట్మెంట్లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో రోజంతా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే సాయిబాబా మూలవిరాట్‌కు ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. రాత్రి శ్రీ గురు చరిత్ర అఖండ పారాయణాన్ని చేపట్టారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో మహా మంగళహారతి ఇచ్చి, విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, ప్రగతి నగర్ నాయకులు భాస్కరాచారి, బోట్ల తిరుపతి, తుమ్మేటి శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్, మెరుగు రమేష్, హరీష్, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి అపార్ట్‌మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీల సహకారం అవసరం

**ఆగస్టు 3తో ప్రత్యేక ఓటరు నమోదు గడువు ముగింపు: ఆర్డీఓ రమణారెడ్డి**



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 29: ప్రత్యేక ఓటరు సవరణ నమోదు (ఎస్ఐఆర్) ప్రక్రియ విజయవంతానికి అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని మిర్యాలగూడ ఓటరు నమోదు అధికారి, ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి కోరారు. బుధవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఆగస్టు 3తో నమోదు గడువు ముగియనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఓటరు నమోదు చేసుకునేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్, డీఏఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు పావని సరోజ, హేమలత, జవహర్, రాగ్యనాయక్, కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగునాయక్, పాతూరి శరత్, సీపీఎం నాయకుడు డి. మల్లేష్, బీజేపీ నాయకులు కన్మతరెడ్డి అశోక్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.